@vaartanews @mvnewstv www.mivaartanews.com

TGBIL/25/A0512

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం
11 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :71
పేజీలు : 12 వెల : 5/-



వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857



PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE


# ‘సర్’తో ప్రమాదం!



- ఈ ప్రమాదం వెనుక ఉన్న అంతర్యాన్ని నేతలు గ్రహించాలి
- ‘సర్’ ప్రక్రియను తీవ్రంగా పరిగణించాలి..అర్హులైన వారి ఓట్లు కాపాడాలి
- దేశ వ్యాప్తంగా 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయి
- ఓట్ల తొలగింపు ప్రమాదం మన దరిదాపులకు రానీయొద్దు
- ఎమ్మెల్యేగా గెలవాలనుకునే ప్రతి ఒక్కరూ దీన్ని సీరియస్‌గా తీసుకోవాలి
- శాసనసభ జరగకుండా ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన కుట్ర
- అసెంబ్లీ ఘటనలపై ఫ్లాష్ సర్వేలో కాంగ్రెస్‌కు చాలా పాజిటివ్‌గా వచ్చింది
- సభ జరిగినన్ని రోజులూ కాంగ్రెస్ సభ్యులు పూర్తిగా హాజరు కావాలన్న సీఎం

హైదరాబాద్

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా ఎక్కడో ఏదో ప్రమాదం పొంచి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ప్రమాదం వెనుక ఉన్న ఆంతర్యాన్ని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు గ్రహించాలని చెప్పారు. ఎస్ఐఆర్‌ను చాలా సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. ఈ విషయం ఇప్పటికే పలుమార్లు చెప్పానని, ఎమ్మెల్యేగా గెలవాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను - మిగతా3లో



## వైఎస్ పేదల కోసం గుర్తించిన స్థలాలు నెల రోజుల్లో ఇస్తాం

- 2024లో రాష్ట్ర ప్రభుత్వం సర్వే పూర్తి చేసి, ఆవాస్ యోజన అర్హత కలిగిన 11,56,929 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం
- రాష్ట్ర ప్రభుత్వం 8 లక్షల ఇళ్లకు రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తోంది
- భవిష్యత్‌లో అర్హులకు మూడు, నాలుగో విడతలో కూడా ఇళ్లు ఇవ్వాలని ఆలోచిస్తోంది
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



## ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు

- సర్వం సిద్ధమన్న ప్రధాని మోదీ
- ఈ వారాంతంలో ఢిల్లీ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- సర్వం సిద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్
- హాజరుకానున్న రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్
- రాజధానిలో 15,000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత
- భారత్‌కు ఇది నాలుగోసారి అధ్యక్ష బాధ్యత

## ఫ్యూచర్ లేని సిటీ




- ఫ్యూచర్ లేని సీఎం తన సోదరులతో కలిసి రియల్ ఎస్టేట్ నాటకం ఆడుతున్నారు
- ఇందులో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు..బలి పశువులు కావొద్దు
- టెస్సెరాక్ట్ కంపెనీకి ఏటా రూ.లక్ష కూడా టర్నోవర్ లేదు
- రూ.250 కోట్లు విలువ చేసే భూములను రూ.7 కోట్లకే కట్టబెట్టడంపై కోర్టులను ఆశ్రయిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మహేశ్వరంలో టెస్సెరాక్ట్ కంపెనీకి కేటాయించిన భూమిని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

## అంతరిక్షం అందరిదీ,.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి



- పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌లో మోదీ వర్చువల్ ప్రసంగం
- అంతర్జాతీయ చట్టాల ఆధారంగా సురక్షిత, శాంతియుత, సుస్థిర అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు
- ‘శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది
- ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది



## చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం

- కార్గో నౌకలో 20 మంది మృతి
- చైనాలోని కింగ్‌డావో షిప్‌యార్డ్‌లో కార్గో నౌకలో భారీ అగ్నిప్రమాదం
- ఈ దుర్ఘటనలో 20 మంది సిబ్బంది మృతి, ఐదుగురు గల్లంతు
- మరమ్మతుల కోసం ఆగిన ‘ఓషన్ మెలోడీ’ నౌకలో ఘటన
- సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశం

## నినాదాల హోరు.. పాటల జోరు

- శాసనమండలిలో బీఆర్ఎస్ సభ్యుల నిరసన
- ‘22ఏ’పై వాయిదా తీర్మానం ఇచ్చిన విపక్ష ఎమ్మెల్సీలు
- ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకు పట్టు...
- వాయిదా తీర్మానం తిరస్కరించినట్లు చైర్మన్ ప్రకటన
- నిరసనగా వాకౌట్ చేసిన బీఆర్ఎస్ సభ్యులు



హైదరాబాద్

బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు...నిరసన పాటలతో గురువారం శాసన మండలిలో గందరగోళం నెలకొంది. నిషేధిత భూముల (22ఏ) అంశంపై చర్చకు వాయిదా తీర్మానం ఇచ్చిన విపక్ష సభ్యులు దానిపై చర్చకు పట్టుబట్టారు. చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఈ వాయిదా తీర్మానాన్ని అనుమతించకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోడియం వైపు దూసుకొచ్చి నినాదాలు, నిరసన పాటలతో హోరెత్తించారు. తీర్మానం తిరస్కరిస్తున్నట్టు చైర్మన్ ప్రకటించడంతో నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. గురువారం మండలి ప్రారంభమైన వెంటనే చైర్మన్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. అయితే 22ఏ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానం చర్చకు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షనేత సిరికొండ మధుసూదనాచారి నేతృత్వంలో - మిగతా3లో



## 18 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగం

- కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు
- పిల్లల ఆన్‌లైన్ భద్రతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- మైనర్లు సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించడంపై రక్షణ చర్యలు కోరుతూ పిటిషన్
- దీనిపై కేంద్రానికి నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

## జల విద్యుత్ ప్రాజెక్టులపై సోలార్ విద్యుత్

- నీటిపారుదల, విద్యుత్ శాఖల సమన్వయ కృషి
- సభలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి
- సాధారణ సోలార్ ప్రాజెక్టులతో పోలిస్తే ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు వ్యయం ఎక్కువ అవుతుంది
- సౌర విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం



హైదరాబాద్

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని సౌర విద్యుత్, జలాశయాలపై తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శాసనసభలో గురువారం ఎమ్మెల్యేలు మదన్‌మోహన్‌రావు, కసిరెడ్డి నారాయణరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రాజెక్టులకు సంబంధించి విద్యుత్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేస్తున్నాయని - మిగతా3లో

## రిజిస్టర్డ్ పార్టీగా టీవీకే ఈసీ అధికారిక గుర్తింపు




- ప్రజలకు విజయ్ కృతజ్ఞతలు
- తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు ఎన్నికల సంఘం గుర్తింపు
- తమిళనాడు, పుదుచ్చేరిలో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా గుర్తింపు

# సంపాదకీయం

## షెల్ పార్టీల దందా

షెల్ కంపెనీల గురించి చాలా మంది వింటారు. కానీ షెల్ రాజకీయ పార్టీలు కూడా ఉంటాయి. సేఫ్ గా అక్రమ సొమ్మును చెలామణిలోకి తెచ్చుకోవడానికి ఈ పార్టీలు ఉపయోగపడతాయి. పార్టీలు నమోదవుతాయి. ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు ఉండరు, ప్రజల్లో ఉనికి ఉండదు, ఆఖరుకు కార్యాలయాలకు తాళాలు వేసి ఉంటాయి.. కానీ వేల కోట్ల రూపాయల చందాలు మాత్రం ఈ పార్టీలకు అందుతూ ఉంటాయి. షెల్ రాజకీయ పార్టీలు అంటే కేవలం కాగితాల మీద మాత్రమే ఉంటూ, ఎలాంటి నిజమైన రాజకీయ లేదా ఎన్నికల కార్యకలాపాలు నిర్వహించకుండా, ప్రధానంగా పన్ను మినహాయింపులు, మనీలాండరింగ్ కోసం ఉపయోగపడే నకిలీ లేదా నిష్క్రియ రాజకీయ పార్టీలు2023-24 ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే గుజరాత్‌కు చెందిన ఆరు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఏకంగా రూ. 1,700 కోట్ల విరాళాలు లభించాయి. దేశంలోని ఐదు ప్రధాన జాతీయ పార్టీలైన కాంగ్రెస్, ఆప్, బిఎస్పి, సిపిఎం, ఎన్పీపీలన్నీ కలిసి సేకరించిన మొత్తం విరాళాలు రూ. 1,480 కోట్లు కన్నా ఈ ఆరు అనామక పార్టీల నిధులే ఎక్కువ. సాధారణంగా షెల్ కంపెనీలను పెట్టి నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకునే అక్రమార్కులు, ఇప్పుడు ఇన్కమ్ టాక్స్ మినహాయింపులు లభించే రాజకీయ పార్టీలను షెల్ పార్టీలు గా మార్చేసి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు.ఇందులో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. ఏకంగా రూ. 620 కోట్లకు పైగా విరాళాలు పొందిన ఆమ్ జనమత్ పార్టీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసింది కేవలం ఒక్కటంటే ఒక్క స్థానంలో మాత్రమే! అటు నాలుగైదు పార్టీల చిరునామాలు అహ్మదాబాద్‌లోని నరోడా అనే ఒకే ఒక్క ప్రాంతంలో కేంద్రీకృతమై ఉండటం, ఆఫీసులన్నీ ఖాళీగా ఉండటం చూస్తుంటే ఇవి పక్కా వ్యూహంతో నడుస్తున్న హవాలా ముఠాలనే అనుమానాలు బలపడుతున్నాయి. ప్రజారోగ్యం, ప్రజా సంక్షేమం పేరుతో వందల కోట్లు ఖర్చు చేసినట్లు రికార్డుల్లో చూపిస్తున్నప్పటికీ, దానికి సంబంధించిన ఎటువంటి బ్యాంక్ స్టేట్‌మెంట్లు లేదా అధికారిక ఆధారాలు లేకపోవడం ఈ షెల్ నెట్‌వర్క్ అసలు రంగును బయటపెడుతోంది.గతంలో 2019 నుండి 2024 మధ్య కాలంలో గుజరాత్‌కు చెందిన 10 అనామక పార్టీలు రూ. 4,300 కోట్లు సేకరించినట్లుగా నివేదికలు ఉన్నాయి. అంటే దేశీయంగా పన్ను ఎగవేతదారులు, కార్పొరేట్ దందాలు నడిపే మూకలు , నల్లధన తిమింగలాలు తమ అక్రమ సంపాదనను సురక్షితంగా రౌండ్-ట్రిప్పింగ్ చేయడానికి, ఎన్నికల నిధుల పేరుతో చట్టపరమైన రక్షణ పొందడానికి ఈ షెల్ పొలిటికల్ పార్టీలను ఒక లాండరింగ్ ఏజెంట్లుగా వాడుకుంటున్నాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమైన ఎన్నికల వ్యవస్థను, పన్ను మినహాయింపు చట్టాలను ఆసరాగా చేసుకుని దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులనే తొలుస్తున్న ఈ వ్యవహారం ముమ్మాటికీ ఆర్థిక నేరమే.దేశంలో ఉన్న 2,700 పైచిలుకు పార్టీల కార్యకలాపాలపై కేంద్ర ఎన్నికల కమిషన్ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ , ఆదాయపు పన్ను శాఖలు తక్షణమే ఉమ్మడి విచారణ జరపాల్సిన అవసరం ఉంది. సుప్రీం కోర్టుతీర్పురాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడానికి షెల్ కంపెనీలను ఉపయోగించే అవకాశంపై భారత ఎన్నికల సంఘం వ్యక్తం చేసిన ఆందోళనలను కారణంగా చూపుతూ, ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేశారు.2017లో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా షెల్ కంపెనీలుగా పేర్కొన్న 300కు పైగా సంస్థల జాబితాలో ఉన్న కనీసం నాలుగు సంస్థలు, 2013-14 మరియు 2022-23 ఆర్థిక సంవత్సరాల మధ్య బీజేపీకి నేరుగా మొత్తం రూ. 4.94 కోట్లు విరాళంగా ఇచ్చాయని న్యూస్‌లాండ్రీ ఇప్పుడు కనుగొంది.వాటిలో రెండు షెల్ సంస్థలుగా జాబితా చేయబడక ముందే బీజేపీకి విరాళాలు ఇవ్వగా, వ్యాపార ఆంక్షలు విధించబడిన సెబీ షెల్ కంపెనీల జాబితా నుండి ఆ నాలుగు సంస్థలను ఇంకా తొలగించలేదు.దాదాపు ఒక నెల తర్వాతనివేదించబడిందిగత ఐదు ఆర్థిక సంవత్సరాలలో 30 కంపెనీలు బీజేపీకి రూ. 335 కోట్ల విరాళాలు ఇవ్వడానికి, కేంద్ర దర్యాప్తు సంస్థ చర్యలకు మధ్య సంబంధం ఉన్నట్లు కనిపించినప్పటికీ, ఇప్పుడు మేము మరో 11 కంపెనీలను కనుగొన్నాము ? ఇవి 2016-17 నుండి 2022-23 వరకు బీజేపీకి రూ. 62.27 కోట్లు విరాళాలు ఇచ్చి, అదే కాలంలో కేంద్ర దర్యాప్తు సంస్థ చర్యలను ఎదుర్కొన్నాయి.నిధుల మూలాలను శోధించకుండా, క్షేత్రస్థాయిలో ఉనికి లేని ఇటువంటి బోగస్ పార్టీల గుర్తింపును రద్దు చేయడంతో పాటు, రాజకీయ నిధుల పేరుతో సాగుతున్న ఈ శ్వేతపత్ర ఆర్థిక ఉగ్రవాదానికి చట్టపరమైన కఠిన చర్యల ద్వారా శాశ్వత ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందన్న అభిప్రాయం వినిపిస్తోంది. దాతలు ఈ పార్టీలకు కోట్ల రూపాయల విరాళాలు ఇచ్చినట్లు చూపించి ఐటీ మినహాయింపు పొందుతారు. ఆ తర్వాత సదరు పార్టీ నిర్వాహకులు కొంత శాతం 'సర్వీస్ చార్జ్' (కమిషన్) మినహాయించుకుని, మిగిలిన నగదును దాతలకు తిరిగి ఇచ్చేస్తారని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు


# నిరంకుశత్వంపై ధర్మాగ్రహం




ఒకసారంటూ జనం ఓట్లతో గద్దెనెక్కాక ఇష్టారాజ్యంగా పాలించవచ్చునని భావించే పాలకులకూ, వారి అడుగులకు మడుగులొత్తే ఉన్నతాధికారులకూ అలహాబాద్ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు చెంపపెట్టు. అక్రమమో, సక్రమమో... ఒక కేసులో అరెస్టయ్యాక, పాలకులు తల్చుకుంటే ఎన్నాళ్లయినా చెరసాలపాలు కాకతప్పదన్న భయాందోళనలు ప్రజల్లో వ్యాపింపజేయటానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తుంటాయి. ఇటీవలి సంవత్సరాల్లో ఆ జాడ్యం మరింత ముదిరింది. జనాన్ని సంఘటితపరిచే వారితో కఠినంగా వ్యవహరిస్తే ఇతరులు బెదిరిపోతారనీ, అంతా 'పరిష్కారం' అవుతుందనీ ప్రభుత్వాలనుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ న్యాయస్థానాల వైఖరెలా ఉండాలో, ప్రాథమిక హక్కుల అమలుకు ఎంతగా ప్రాధాన్యమివ్వాలో జస్టిస్ అతుల్ శ్రీధరన్, జస్టిస్ అచల్ సచ్‌దేవ్‌లతో కూడిన ధర్మాసనం చూపించింది. ఈ నిరసనల్లో పాల్గొన్న న్యాయశాస్త్ర విద్యార్థిని ఆకృతి చౌధరీపైనా, మరికొందరిపైనా మొన్న ఏప్రిల్‌లో జాతీయ భద్రతా చట్టాన్ని (ఎన్ఎస్ఏ) ప్రయోగించి గౌతమ్ బుద్ధనగర్ జిల్లాలోని కస్నా జైలుకు పంపారు. తగిన కారణం లేకుండా, ఏకపక్షంగా ఎన్ఎస్ఏ వంటి కఠినమైన చట్టాన్ని ప్రయోగించటంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసి, ఆమెకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలనీ, ఈ మొత్తాన్ని జిల్లా మేజిస్ట్రేట్ (కలెక్టర్) మొదలు పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి వరకూ అందరి జీతాల్లోనూ కోతబెట్టి అందించాలనీ ఆదేశించింది.

కేసు పూర్వాపరాలు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా పరిసర ప్రాంతాల్లోని ఫ్యాక్టరీ కార్మికులకు రోజూ 10 నుంచి 12 గంటలు పనిచేస్తే నెలకు రూ. 10,000 నుంచి రూ. 13,000 వరకూ వేతనం లభిస్తుంది. హరియాణాలోనూ, దాని పరిధిలోకొచ్చే పొరుగునున్న గురుగ్రామ్‌లోనూ ఈ తరహా కార్మికుల కనీస వేతనాన్ని 35 శాతం పెంచి రూ. 15,000గా నిర్ధారించారు. తమకూ వేతనాలు పెంచాలనీ, అది రూ. 20,000వరకూ ఉండాలనీ నోయిడా కార్మికులు డిమాండ్ చేస్తూ నిరసనలకు దిగారు. ఇందులో ఏం వైపరీత్యం ఉంది? వారు డిమాండ్ చేసినంతా ఇవ్వటం సాధ్యం కాకపోవచ్చు. చర్చలకు పిలిస్తే కలిగే నష్టమేమిటి? ఈ కార్మికులకు వేతనం ఒక్కటే సమస్య కాదు. నియామక పత్రాలుండవు కనుక అదనపు చాకిరీకి అదనంగా ఏమీ రాదు. వారాంతపు సెలవులుండవు. పీఎఫ్, ఆరోగ్య బీమా వంటివి లేవు. నిర్దిష్టంగా ఒక తేదీకి వేతనాలు, భద్రతా ప్రమాణాలు కనబడవు. మహిళా కార్మికుల స్థితి మరింత ఘోరం. కార్మికులకొచ్చే వేతనాల్లో కాంట్రాక్టర్ల అక్రమ కోతలు సరేసరి. 58.2 శాతం మందికి అసలు నియామక పత్రాలే లేవు. 47 శాతం మందికి వేతనంతో కూడిన సెలవు లేదు. అరకొరగానైనా రోజులు గడిచినంత కాలం ఎవరూ ప్రశ్నించలేదు. కానీ గడ్డురోజులు దాపురించాక మౌనంగా ఉండలేకపోయారు. ఇవన్నీ ప్రభుత్వ పెద్దలకు తెలియదని కాదు. అయినా ఎడాపెడా కేసులు పెట్టి జైళ్లకు పంపితే అంతా సమసిపోతుందని భావించారు. ఆకృతి తదితరులు నిరసనలో హింసకు కుట్ర పన్నారని, జనాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని చెప్పడానికి వాట్సాప్ మెసేజ్‌లు లేదా ఇతరత్రా ఆధారాలు చూపలేకపోయారని ధర్మాసనం వ్యాఖ్యానించటం గమనార్హం. న్యాయమైన కోర్కెల్ని శాంతియుతంగా తెలపడానికి శాంతిభద్రతలకు విఘాతం సాకుతో అవకాశం ఇవ్వకపోవటం నిరంకుశ పాలనకు దారితీస్తుందని అభిప్రాయపడింది. విధుల్ని సక్రమంగా నిర్వర్తించే అధికారుల్నీ, పోలీసులనూ జనం దేవతలే అసూయ పడేంతగా నెత్తినపెట్టుకుంటారనీ, అక్రమ చర్యలకు పాల్పడితే అందుకు విరుద్ధమైన ఫలితాలొస్తాయనీ హెచ్చరించింది. ఉత్తరప్రదేశ్ ఒక్కటే కాదు... పలు రాష్ట్రాల్లో పోలీసులు అధికార పార్టీకి తొత్తుల్లా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ నేతలనూ, కార్యకర్తలనూ, సామాజిక మాధ్యమాల బాధ్యులనూ అక్రమ కేసులతో వేధిస్తున్నారు. నెలల తరబడి జైళ్లపాలు చేస్తున్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ఎన్నిసార్లు చీవాట్లు పెట్టినా మార్పు లేదు. కానీ ఎల్లకాలమూ ఇది సాగదు. ఇదే వరస కొనసాగితే ఏపీలోనూ కఠిన చర్యలు తీసుకునే స్థితి ఏర్పడుతుంది. అప్పుడు పాలకులూ, వారి రెడ్ బుక్‌లూ అధికారుల్ని రక్షించటం అసాధ్యం.

# మొదలైనచోటే ముగిసిన వివాదం!




హైదరాబాద్ నల్సార్ లా యూనివర్సిటీ విద్యార్థుల వివాదం సుప్రీంకోర్టులో మొదలై అక్కడే ముగిసింది. లా విద్యార్థుల మీద, టీచింగ్ సిబ్బంది మీద క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం 'బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా'కు లేదని సుప్రీంకోర్టు సెప్టెంబరు 3న తీర్పు చెప్పింది.

సెప్టెంబరులో జరగాల్సిన నల్సార్ లా యూనివర్సిటీ కాన్వొకేషన్‌కు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించారు. ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా పట్టాలు తీసుకోవడం న్యాయశాస్త్ర విద్యార్థులకు గొప్ప అవకాశం. కానీ నల్సార్ విద్యార్థులు దానికి అభ్యంతరం చెప్పారు. జస్టిస్ సూర్యకాంత్‌కు రాజ్యాంగ ప్రధాన విలువల మీద గౌరవం లేదనీ, అలాంటివారి చేతుల మీదుగా తాము పట్టాలు తీసుకోబోమనీ అన్నారు. దీంతో యూనివర్సిటీ జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించే ఆలోచనను విరమించుకుంది. కానీ, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాకు వ్యతిరేకంగా విద్యార్థులు నిరసనలు తెలపడం పట్ల బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ ఏడాది నల్సార్ యూనివర్సిటీ నుంచి పట్టభద్రులైన వారిని దేశంలో ఏ బార్ అసోసియేషన్?లోనూ నమోదు చేసుకోరాదని బీసీఐ అధ్యక్షులు మానన్ కుమార్ మిశ్రా తీవ్రమైన ఉత్తర్వు జారీచేశారు. మానన్‌కుమార్ మిశ్రా బీజేపీకి సన్నిహితులు. బీసీఐ అధ్యక్ష పదవిలో పదేళ్లుగా నిరాఘాటంగా కొనసాగుతున్న వారు. రెండేళ్ల క్రితం బిహార్ నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. జస్టిస్ సూర్యకాంత్ పరువును కాపాడే లక్ష్యంతో మానన్‌కుమార్ మిశ్రా ఈ వినూత్న ఉత్తర్వులు ఇచ్చారన్న ఆరోపణలున్నాయి. ఈ ఉత్తర్వులు రాగానే, సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్‌తో సహా, దేశంలోని ప్రజాస్వామికవాదులంతా మానన్‌కుమార్ మిశ్రా నిర్ణయం మీద తీవ్రంగా స్పందించారు. నిరసనలు పెరగటంతో బీసీఐ తన ఉత్తర్వుల్ని ఉపసంహరించుకుంది. అయినప్పటికీ ఆ వివాదం ముగియకుండా మరికొన్ని ఆసక్తికర మలుపులు తిరిగింది. నల్సార్ యూనివర్సిటీ పూర్వవిద్యార్థులు మిహిరా సూద్, అభిషేక్ తివారీ బీసీఐ తీరుపైన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సీనియర్ అడ్వకేట్ పరమేశ్వర్ విద్యార్థుల కేసును వాదించారు. ఈ కేసు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనానికే వెళ్లింది. ఇక్కడే ఈ కేసు కొత్త మలుపు తిరిగింది.

ఇది నల్సార్ యూనివర్సిటీ కేసు అని చాలా మంది అనుకుంటున్నారు. కానీ, ఈ కేసు అసలు సుప్రీంకోర్టులోనే ఆరంభం అయ్యి, తిరిగి సుప్రీంకోర్టుకే వచ్చింది. ఈ ఏడాది మేలో ఒక కేసు విషయమై సుప్రీంకోర్టుకు వచ్చిన సమాచార హక్కు కార్యకర్తలను సీజేఐ 'బొద్దింక'లంటూ కసురుకున్నారు. ఆ విసుర్లనే ఆత్మగౌరవంగా భావించి, బొద్దింకల ఉద్యమం మొదలయ్యింది. నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా, కాక్రోచ్ జనతా పార్టీ మద్దతుతో, యువతరం ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిరసనలు చేపట్టింది. నిరసనకారుల మీద లాఠీలతో విరుచుకుపడితే ఈ ఉద్యమం ఆగిపోతుందని కేంద్ర ప్రభుత్వం భావించింది. విద్యార్థుల మీద తీవ్రంగా లాఠీచార్జి జరిగింది. కానీ, లాఠీ కర్రకు మేకులు దించి కొట్టారు! సంప్రదాయ నిర్వచనం ప్రకారం అది లాఠీచార్జి కాదు; మేకులు దించడం. ఆపైన తుపాకుల్లో పెల్లెట్లు పెట్టి కాల్పులు జరిపారు.

నిజానికి ఇలాంటి దురంతాలు జరిగినప్పుడు భారత ఉన్నత న్యాయస్థానం సుమోటోగా స్పందించవచ్చు. అలా జరగలేదు. పైగా, పోలీసుల వ్యవహార శైలి మీద స్పందించాలని కొందరు అడ్వకేట్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించి లాఠీచార్జికి సంబంధించిన వీడియోలను పరిశీలించమన్నప్పుడు సీజేఐ అసహనాన్ని వ్యక్తం చేశారు. తన సమయాన్ని వృథా చేయవద్దని మందలించారు. ఈ వార్త వైరల్ అయ్యింది. జెన్‌జీకి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి దానికి ముందున్న తరాలు జెన్ వై, జెన్ ఎక్స్ కూడా నిరసనలకు మద్దతుగా వచ్చాయి. కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించక తప్పలేదు. 'ఉన్నత న్యాయమూర్తులకు పదవీ విరమణానంతరం నామినేటెడ్ పదవులు ఇవ్వరాదు' అన్న డిమాండును బొద్దింకల ఉద్యమం ముందుకు తెచ్చింది. ఎవరిని ఉద్దేశించి ఈ డిమాండు పుట్టిందో తెలియనివారుండరు. ఇన్ని మెలికలు తిరిగిన నల్సార్ కేసు చివరకు అదే సీజేఐ ధర్మాసనానికే వచ్చింది. గతంలో రెండుసార్లు జరిగిన పొరపాట్లను జస్టిస్ సూర్యకాంత్ ఈసారి చేయదలచుకోలేదు. విద్యార్థులకూ తనకూ మధ్య జరుగుతున్న వ్యవహారంలో తలదూర్చడానికి బీసీఐ ఎవరు? అని గట్టిగా అడిగారు. మానన్‌కుమార్ మిశ్రాకు పెద్ద షాకిచ్చారు. అంతేకాదు, నిరసన వ్యక్తం చేసే ప్రజాస్వామిక హక్కు విద్యార్థులకు ఉందని గట్టిగా సమర్థించారు. తాను కూడా కాలేజీ రోజుల్లో నిరసనల్లో పాల్గొనేవాడినని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అంతిమ తీర్పులో-- అడ్వకేట్లు కాకముందు విద్యార్థుల వ్యవహారాల్లో తలదూర్చే అధికారం బీసీఐకు లేదని తీర్పు ప్రకటించారు.

మానన్‌కుమార్ మిశ్రాకే కాదు; బొద్దింకల నిరసనోద్యమం విషయంలో ఢిల్లీ పెద్దల మెప్పు కోసం దిగజారుడు పనులు చేసిన వారందరికీ నల్సార్ లా విద్యార్థుల నిరసన కేసుపై వచ్చిన ఈ తీర్పు ఒక చెంపపెట్టు లాంటిది!

# S.G.F. క్రీడల్లో శాస్త్ర స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**మీ వార్త సెప్టెంబర్ 10 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి అండర్ 14,17,క్రీడల సెలక్షన్లో భాగంగా తేదీ ఆగస్టు 8, 9 న, స్థానిక శాస్త్ర స్కూల్ విద్యార్థులు అండర్ 14, 17, కబడ్డీ, వాలీబాల్, కోకో క్రీడల్లో సెలెక్ట్, కావడం జరిగింది. ఖో ఖో అండర్ 17, క్రీడలో మొదటి స్థానంలో గెలుపొందారు, మరియు వాలీబాల్ క్రీడలో మొదటి స్థానంలో గెలుపొందారు,, ఈ సందర్భంగా శాస్త్ర స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో ప్రతిభకనబరిచినందుకు పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్ గారు, డైరెక్టర్ డోంగరి కరుణా మేడం గారు, అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షేక్ జహంగీర్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శంకర్ విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో డివిజన్లో స్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థులు వాలీబాల్ అండర్ 17 మాణికుమార్, విగ్నేష్, విరుపక్షా, సిధార్థ, హృదయవికాస్, అండర్ 17 ఖో ఖో క్రీడల్లో సెలెక్ట్ అయిన విద్యార్థులు నిశాంత్, వంశీ, కె. సిధార్థ, ఏ. సిధార్థ, వరుణ్ తేజ్, శరత్ చంద్ర, అండర్ 17 కబడ్డీ క్రీడల్లో సెలెక్ట్ అయిన విద్యార్థులు కృష్ణ, వంశీ, హర్షిత్, అండర్ 14 కె. యశ్వంత్, దీక్షిత్, హర్ష వెంకట్, అండర్ 14 ఖో ఖో స్వప్నిక్, అండర్ 14 కబడ్డీ హర్ష వెంకట్, బాలికల విభాగం లో అండర్ 17 కబడ్డీ మాధురి, బిందుశ్రీ, సంజన, అండర్ 17 ఖో ఖో రక్షిత, అండర్ 14 ఖో ఖో స్రవంతి, మొత్తం 24 మంది విద్యార్థినీ విద్యార్థులు సెలెక్ట్ అయి ప్రభంజనం సృష్టించారు. సూర్యాపేట వి.జు.సా. ంఆతీ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభను అభినందించారు.




ఈ సందర్భంగా్రా. జు. ు. ంఆతీ మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల చదువుతో పాటు క్రీడా విభాగంలో కూడా అన్ని విధాలుగా సహకరిస్తూ ముందుండి ప్రోత్సహించారు. కాబట్టి విద్యార్థులు అన్ని విభాగల్లో ప్రభంజనాలు సృష్టిస్తున్నారు

# నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

**- ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కట్ల లక్ష్మి**

**- ప్రగతిశీల మహిళా సంఘం(పి వో డబ్ల్యూ ) ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా**

**నిర్మల్ జిల్లా, సెప్టెంబర్ 10(మన మీ వార్త న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.
ఈ ధర్నాను ఉద్దేశించి కే. లక్ష్మి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని అన్నారు. బియ్యం, పప్పులు, వంట నూనెలు, కూరగాయలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయాలు పెరగకపోవడంతో కుటుంబాలను నెట్టుకురావడం కష్టంగా మారిందని, ముఖ్యంగా మహిళలు ఇంటి ఖర్చులను నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
కేంద్ర ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నిత్యావసర సరుకుల ధరలను వెంటనే నియంత్రించాలని, పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుని సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు, గంగామణి. లక్ష్మి. కమల. విజయ. రుక్మ. కవిత. కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ చందా మండలంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 10(మన మీ వార్త న్యూస్)**

తెలంగాణ వీరనారి, నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ శక్తి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) వర్ధంతి వేడుకలను లక్ష్మణ్ చందా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు పలువురు , రజక సంఘం ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్రబోయిన వినేష్ మండల సెక్రెటరీ భీమర్తి ప్రవీణ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బొజ్జా అశోక్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని, హక్కుల సాధన కోసం ఐలమ్మ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు,నిర్మల్ వ్యవసాయ కమిటీ



ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్ ,వోడ్నాల రాజేశ్వర్, మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రజక సంఘం నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్**

**భూపాలపల్లి సెప్టెంబర్ 10 (మీవార్త)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా: వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, పేదలు మరియు అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ధైర్యంగా పోరాడిన మహా వీరనారి అని కొనియాడారు. భూస్వామ్య దోపిడీకి, అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె చూపిన ధైర్యం, తెగువ నేటి తరానికి



స్ఫూర్తిదాయకమన్నారు.
చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, పేదలు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం సాగిన సామాజిక పోరాటానికి ప్రతీక అని అన్నారు. నేటి సమాజంలో కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మరియు అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.
చాకలి ఐలమ్మ చూపిన పోరాట మార్గం మనకు స్ఫూర్తి. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి" అని రవి పటేల్ అన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ఉప అధ్యక్షుడు ఇనుగల ప్రణయ్ రాజ్ మండల నాయకులు,గంధం సతీష్ యువజన పిట్టల రాంబాబు నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజులు గడిచినా హామీలు అమలు కాలేదు... ప్రతి ఇంటికి 'బాకీ కార్డు..

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.**

**కూకట్పల్లి** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ప్రభుత్వం ప్రజలకు బా కిపడ్డ కార్డులను రిక్షా పుల్లర్స్ కాలనీ లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బాకీ కార్డులను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 100 రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి అధికారాన్ని అప్పగించారని అన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి సుమారు వెయ్యి రోజులు గడుస్తున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. మహిళలకు, రైతులకు, యువతకు, నిరుద్యోగులకు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే ప్రతి ఇంటికి వెళ్లి 'బాకీ కార్డులు' అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, ఆంజనేయులు ప్రవీణ్ ,విక్రమ్,కిరణ్,రవి,శానప్ప,రాజు,శేఖర్,యాదగిరి,ఆనంద్, వెంకన్న,జగదీష్,చందు, రామ్మూర్తి, శైలజ, కుమార్, నగేష్,సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు నివాళ్ళు

**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 10, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**



సాయుధ పోరాట యోధురాలు, బీసీల నిప్పు కణిక, ధీశాలి చాకలీ ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా వినాయక నగర్ లోని హనుమాన్ జంక్షన్ లో గల వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం నాయకులు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. బీసీలు తిరగబడితే దేన్నైనా సాధించవచ్చని ఐలమ్మ చరిత్రే నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. ఇప్పటికైనా బీసీలు మేలుకొని తమను తాము పరిపాలించుకోవాలని, ఆ రోజు దేశ్ముఖ్ లను, రజాకార్లకు పరిగెత్తించిన ఐలమ్మ యొక్క తెగింపును వారసత్వంగా బీసీలు ఎంచుకుని ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం పిలుపునిచ్చారు. ఒక్క వీరనారి కొన్ని వేల ఎకరాల భూమిని ప్రజలకు చెందే విధంగా చూడడం ఒక గొప్ప విషయమని, తన నాలుగు ఎకరాల భూమిని కాపాడుకోవడమే కాకుండా వేల మందికి భూమి చెందే విధంగా చూసిన నాయకురాలు గొప్ప ధీశాలి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె చివరి శ్వాస వరకు కూడా బడుగు బలహీన వర్గాల కొరకు శ్రమించిందని, ఆమె బాటలో పయనించి బీసీలు తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, కరిపే రవిందర్,కొయ్యడ శంకర్ బగ్గలి అజయ్,శ్రీలత, కొట్టూర్ చంద్రకాంత్, రేఖ, దేశాయి గంగాధర్ సురేందర్ గూపనపల్లి, శంకర్, సాయిలు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**లక్ష్మణ్ చాంద, సెప్టెంబర్10(మన మీ వార్త న్యూస్)**

మండల కేంద్రంలో గురువారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంచాయతీ కార్యదర్శి మేఘనా రెడ్డి,ధర్మారం గ్రామ సర్పంచ్ బుర్క ముత్యం , పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుర్కా ముత్యం మాట్లాడుతూ ప్రజా క్షేమం కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజా పరిపాలనలో ఇప్పటివరకు కోటి 25 లక్షల లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించినట్టు తెలిపారు. దాదాపు మూడున్నర కోట్ల మంది నిరుపేదలకు ప్రతినెల సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు.గత ప్రభుత్వాలు నూతన రేషన్ కార్డులను మంజూరు చేయక నిరుపేద కుటుంబలు ఆర్థికంగా ఎంత చితికిపోయాయో ప్రజలు గ్రహించాలని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయబడతామని బుర్కముత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జి పి వో అధికారి అశోక్ , ఉప సర్పంచ్ గజ్జల ఉదయశ్రీ శ్రీకాంత్,ధర్మారం డీలర్ మగ్గిడి లింగన్న , వార్డు సభ్యులు బుర్క గంగన్న, నాగుల రాములు, రాజుల ముత్యం, కోడుపుగంటి దశరథ్,మహిళలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం:

**- జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.**



**నిర్మల్ జిల్లా, సెప్టెంబర్ 10(మన మీ వార్త న్యూస్)**

మట్టి గణపతులు పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు.
కలెక్టరేట్ లో గురువారం అధికారులకు, సిబ్బందికి అదనపు కలెక్టర్ ఉచిత మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మంచి మార్పు మన నుంచే ప్రారంభం కావాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కృత్రిమ రంగుల వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని, ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన విగ్రహాలనే పూజించాలని అన్నారు. పండుగలన్ని సాంప్రదాయ పద్ధతుల్లో పర్యావరణ హితంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి పరామర్శించిన నాగిరెడ్డి



**కూకట్పల్లి** : గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి మొన్న గజ్వేల్ నియోజకవర్గం లో బి.ఆర్.ఎస్ గుండాల చేతిలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెలుసుకున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి ముందుగా నిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ సత్య నారాయణని కలసి వారి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తూముకుంట నర్సారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవ రావు, చందిరి కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ ముదిరాజ్, మహేష్ లు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తి దాయకం వీరనారి చాకలి ఐలమ్మ





మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

**- మహిళా సాధికారత, సామాజిక న్యాయం దిశగా ప్రభుత్వం కృషి**

-- కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి అన్నారు. వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం న్యూ శాయంపేట జంక్షన్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక వర్గం కోసం మాత్రమే పోరాడిన మహిళ కాదని, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం మహిళా సాధికారత, ఆత్మగౌరవం, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆమె చూపిన ధైర్యం, తెగువ, ఆత్మవిశ్వాసాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా చేయూతనందిస్తోందని తెలిపారు. పోరాట యోధుల త్యాగాలు, వారి పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చాకలి ఐలమ్మ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆమె స్ఫూర్తిని నేటి తరానికి అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ, జిల్లాల అదనపు కలెక్టర్లు వై.వి. గణేష్, ఎల్. కిషోర్ కుమార్,ఎన్. రవి, వరంగల్ ఆర్డీవో సుమ, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, లక్ష్మణ్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డాక్టర్ మధుచందర్, మాజీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ చీకటి ఆనంద్, మున్సిపల్, కుడా, ఇతర శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక: మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 10 ( మన మీ వార్త):

తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్‌లోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి (ఎంపీఆర్) పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన వీరత్వం, తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ జీవితం ఒక గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు.

తెలంగాణ అస్తిత్వం, పోరాట తత్వానికి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ రజక సంఘం అధ్యక్షుడు దానయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి రవి, ప్రధాన కార్యదర్శి జిత్తు, బిడ్డుపల్లి





ప్రసాద్, శ్రీనివాస్, సత్యనారాయణ, భీమేష్, అరుణ్ సాయి, బాల్ రాజ్, చిన్న శంకర్, బుయిషాపతి తదితరులతో పాటు మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తౌఫిక్, జలీల్ పాషా, ఉపేందర్ రెడ్డి, ఆకారపు అరుణ్, సందీప్, రఫిక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, రాజిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,హబ్సీగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్, సీనియర్ నాయకులు మురళీ కృష్ణ ముదిరాజ్, మాలు నాయక్, లక్ష్మీ నారాయణ, గరిక సుధాకర్, అనిల్, బుక్క సురేష్, భావన గౌడ్, నాగరాజు, నాగ శేషు, విజయ్, భాస్కర్, ముత్యాల జంగయ్య, ముత్యాల బాబు, బాలయ్య బాబు, శామ్యూల్, బెస్త భాస్కర్, షాగా శ్రీధర్, నయీం, సంజీవ, మాలు నాయక్, చింటు సలీం, సంధ్యారాణి, మేంగా శోభ, అంబిక, శ్రీలత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాంచన్ దొర.. నీ కాల్మొక్తా అనే బానిసత్వానికి చరమగీతం పాడింది ఐలమ్మ:

**- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**

చిలుకానగర్, సెప్టెంబర్ 10 ( మన మీ వార్త):





తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఉమ్మడి చిల్కానగర్ డివిజన్‌లోని రాఘవేంద్రనగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మేడేలయ్య రజక సంఘం ఉప్పల్ అధ్యక్షుడు కొల్లూరి శ్యామ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బన్నాల గీత మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ వీరోచితంగా పోరాడారని అన్నారు. నిజాం పాలన, దొరల పెత్తనం, భూస్వాముల దౌర్జన్యాలు కొనసాగుతున్న సమయంలో వెట్టిచాకిరీ, మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా ఐలమ్మ ఒక మహిళగా తిరుగుబాటు పోరాటం సాగించారని తెలిపారు. పేద రజక కుటుంబానికి చెందిన ఆమె.. దొరల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ తన కష్టంతో సాగు చేసిన భూమిపై తనకే హక్కు ఉందని ధైర్యంగా నిలదీశారని పేర్కొన్నారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆంధ్ర మహాసభ, అనంతరం కమ్యూనిస్టు ఉద్యమం ప్రజలను సంఘటితం చేస్తున్న సమయంలో ఐలమ్మ కూడా ఆ ఉద్యమంతో అనుబంధం ఏర్పరచుకున్నారని బన్నాల గీత తెలిపారు. తన ఇంటినే ఉద్యమ కార్యకలాపాలకు కేంద్రంగా మార్చుకుని ప్రజలను చైతన్యపరిచారని అన్నారు. ఐలమ్మ కుటుంబాన్ని వేధింపులకు గురిచేసినా, మహిళలపై అఘాయిత్యాలు, దాడులు జరిగినా ఆమె ఏమాత్రం వెనక్కి తగ్గలేదని తెలిపారు. ఒక కుటుంబం కోసం ప్రారంభమైన ఆమె పోరాటం అనంతరం అనేక పేద కుటుంబాల హక్కుల పోరాటానికి స్ఫూర్తిగా మారిందన్నారు. ఒక మహిళ చూపిన ధైర్యం తెలంగాణ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని చెప్పారు. "చాకలి ఐలమ్మ కేవలం ఒక పేరు కాదు.. ఆమె ఒక చరిత్ర. 'బాంచన్ దొర.. నీ కాల్మొక్తా' అనే బానిసత్వానికి చరమగీతం పాడిన వీరనారి ఐలమ్మ" అని బన్నాల గీత పేర్కొన్నారు. విస్నూర్ దేశ్‌ముఖ్‌లు, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడి, గడీల ఆధిపత్యాన్ని సవాల్ చేసిన చరిత్ర ఐలమ్మదని అన్నారు. నేటి సమాజంలోనూ వెనుకబడిన, బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఐలమ్మ త్యాగం, పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, ఉపేందర్, సుభద్ర, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నేర్డం భాస్కర్ గౌడ్, జల్లి మోహన్, కొక్కొండ జగన్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, రామాంజనేయులు, సత్యరాజ్ గౌడ్, మాస శేఖర్, అల్లిబిల్లి మహేందర్, రవీందర్ గౌడ్, బాలేందర్, ఆటో బాలు యాదవ్, నవీన్ గౌడ్, మేడేలయ్య రజక సంఘం ఉప్పల్ అధ్యక్షుడు కోలూరి శ్యామ్, జనరల్ సెక్రటరీ భామండ్ల రాజు, కనకయ్య, శ్రీను, మల్లేష్, సాయి కిరణ్, రాకేష్, రవికుమార్, మహేందర్, రాజు, సారయ్య, లింగం, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మహా జనత ఫ్యామిలీ రెస్టారెంట్ లో తక్కువ ధరలతో స్పెషల్ బిర్యానీ

మనోహరాబాద్ సెప్టెంబర్ 10 మన మీ వార్త ప్రతినిధి.







చేబర్తి గ్రామం మర్కుక్ మండలం సిద్దిపేట జిల్లా గ్రామం నుంచి 1987 వ సంవత్సరంలో ఉమ్మడి కుటుంబంతో పండరి, పుండరీకం,అనే ఇద్దరు అన్నదమ్ములుగా కాళ్ళకల్ గ్రామానికి వలస వచ్చి జాతీయ రహదారి పక్కన ఉంటు 1988 వ సంవత్సరంలో జనతా హోటల్ పేరుతో అన్నా తమ్ముళ్లు చిన్న హోటల్ తో ప్రారంభించి 2002 వ సంవత్సరంలో పుండరికం న్యూమహా జనతా హోటల్ పేరుతో తను స్వంతంగా ప్రారంభించుకున్నారు. గురువారం రోజు మహా జనత ఫ్యామిలీ రెస్టారెంట్ గా పేరు మార్చామని ప్రస్తుతం మారుతున్న కొత్త కొత్త రుచులకు భిన్నంగా ప్రజలకు పుష్టికరమైన బిర్యానీ రుచి చూపించాలనే ఆలోచనతో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జాతీయ రహదారిపై ఆకలితో వస్తున్న వారికి అన్ని హోటల్ రేట్ల కంటే మా వద్ద తక్కువ ధరకు మటన్ బిర్యానీ,చికెన్ బిర్యాని, పన్నీర్ బిర్యానీ,వెజ్ బిర్యానీల రుచులు ప్రజలకు ఆకలి తీర్చి అందరి మన్ననలు పొందే విధంగా ఉండాలనే సంకల్పంతో ప్రారంభించామని నిజాంబాద్, కామారెడ్డి, హైదరాబాద్ వెళ్లేవారు ఎక్కడ మా రుచులు చూసి ఇక్కడే తిని వెళ్తారని అలాగే హైదరాబాదు నుండి కామారెడ్డి, నిజామాబాద్, భహింస, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల వారికి కూడా మా బిర్యాని రుచిలు చూపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం...

**- వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి .**

జవహర్ నగర్ సెప్టెంబర్ 10: (వార్త ప్రతినిధి)





జవహర్‌నగర్‌లోని అంబేద్కర్ నగర్ ధోబీఘాట్‌లో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో నిరంకుశత్వానికి, దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తి, ధైర్యం, ఆత్మగౌరవం సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ మాజీ మేయర్ మరియు జవహర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్లా వినయ్, గాజ్వెల్ శంకర్, నాయకం భాస్కర్, భుజంగం , పొలాస సాయి, రఫీక్, ఊూా వెంకటేష్, మంద ఆనంద్, రాజు యాదవ్, ఎరకల వెంకటయ్య, స్వామి, కరుణాకర్, ముక్క నర్సింహులు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

## ఎస్‌బీహెచ్ కాలనీలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**--మున్సిపల్ డీసీ ఆనంద్‌కు ఎస్‌బీహెచ్ సొసైటీ ప్రతినిధుల వినతి**

ఉప్పల్, సెప్టెంబర్ 10 ( మన మీ వార్త):



ఎస్‌బీహెచ్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరుతూ ఎస్‌బీహెచ్ సొసైటీ ప్రతినిధులు ఉప్పల్ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్‌బీహెచ్ సొసైటీ జనరల్ సెక్రటరీ సందీప్ భూషణ్, అధ్యక్షుడు మహమ్మద్ గఫూర్‌లు డీసీని కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఎస్‌బీహెచ్ కాలనీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులను పూర్తి చేయడంతో పాటు, ప్రధాన రహదారిపై ఉన్న ఒక మీటర్ వ్యాసం గల పైపును తొలగించాలని కోరారు. అలాగే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, కాలనీ పార్కులో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను తొలగించి, అనధికారిక వాహనాల పార్కింగ్‌ను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. పార్కులో వాచ్‌మన్ గది నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు చిన్నారుల కోసం ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. కాలనీ వాసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెండింగ్ పనులకు వెంటనే నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించాలని సందీప్ భూషణ్ కోరారు.

దీనిపై డిప్యూటీ కమిషనర్ ఆనంద్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన నిధులు కేటాయించి పెండింగ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయడంతో పాటు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్, కోశాధికారి శేఖర్ మోరే, కార్యవర్గ సభ్యులు వి. వెంకటేశ్వరరావు, ఎస్. వినోద్ కుమార్, టి. మనోజ్ కుమార్, కె. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## మండల సమైక్య 18వ వార్షిక మహాసభ





**చిట్యాల సెప్టెంబర్ 10 (మీవార్తా)**

చిట్యాల: శ్రీ మహాలక్ష్మి మండల సమైక్య (ఎంఎస్) 18వ వార్షిక మహాసభను గురువారం చిట్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జయ శ్రీ .ఏపీఎం కోటేశ్వరరావు, డీపీఎం వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనిధి ఆర్ఎం రమాకాంత్ మండలంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండల సమైక్య అధ్యక్షురాలిగా ఎండీ దర్గా, కార్యదర్శిగా పాషిగడ్డ నిర్మల, కోశాధికారిగా లత ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి స్వయం సహాయక సంఘాల బలోపేతం మహిళల ఆర్థిక సాధికారత మహిళలు ఐక్యంగా ముందుకు సాగుతూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిసి బుర్ర సాంబశివుడు వీవోఏలు సరస్వతి, ఎస్ఎన్ సుమన్, ఎంఎస్ అధ్యక్షురాలు కె.ఉమా తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌కు మంజూరైన రూ.19 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన వెంకట సాయి నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు





**రామంతపూర్, సెప్టెంబర్ 10 ( మన మీ వార్త):**

వెంకట సాయి నగర్ కాలనీకి చెందిన లక్ష్మణ్‌కు శస్త్రచికిత్స అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.19 వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైంది.మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, గౌరవ సభ్యులు, కాలనీ టీమ్ సభ్యులతో కలిసి లక్ష్మణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలకు ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సేవలను అభినందించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ వంటి ప్రభుత్వ ఆర్థిక సాయాన్ని అందేలా ఎమ్మెల్యే చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. లక్ష్మణ్ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ సాయం అందేలా సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వెంకట సాయి నగర్ కాలనీ తరపున విజయేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అందిందని తెలిపారు.కార్యక్రమంలో గౌరవ సభ్యులు, టీమ్ సభ్యులు రవికుమార్, గోపాల్, సంజీవ్, శంకర్, ఆర్. గోవింద్, అశోక్, శ్రీనివాస్ గౌడ్, భూపతి నరసింహ, రామకృష్ణ, సి. శేఖర్, స్వామి, నరేష్, బి. చలపతిరావు, వేణుగోపాల్, ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ శంకర మహామాయి దేవాలయంలో విశేష పూజలు అన్నప్రసాద వితరణ

**ఉప్పల్ సెప్టెంబర్ 10 ( మన మీ వార్త):**





ఉప్పల్ లోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం లో అధిక జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి,బిక్షపతి,శ్రీనివాస్,చోల్లేటి శ్రీనివాస్,శ్రీధర చారి పాలేర్ల గోపి,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,మామిళ్ళ మల్లేష్,కృష్ణరెడ్డి,గొంది ప్రశాంత్ రెడ్డి, జగన్,నర్సింహా రెడ్డి,అభిరామ్,గుమిడెల్లి కృష్ణ, గురువయ్య గౌడ్,నవీన్,ముదుగొండ రావి,,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా రావు,కొత్తకొండ రమేష్,మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్ చారి,నవీన్ గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,భవాని శంకర్,సంతోష్ కుమార్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారుల భరతం పడతాం

- బీసీ పొలిటికల్ జెఏసి పోరాటంతో మరో ఇద్దరు ఉద్యోగుల సస్పెండ్
- గతంలో కూడా అవినీతి అధికారులను సస్పెండ్ చేయించిన ఘనత మాదే
- బీసీ పొలిటికల్ జెఏసి ఖాతాలో మరో విజయం
- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయుడు

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 మీ వార్త**



వనపర్తి జిల్లాలో అవినీతి అధికారుల భరతం పట్టడమే తమ లక్ష్యమని బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయుడు పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇటీవల బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి బీసీ హాస్టల్ వార్డెన్ అవినీతి బాగోతాన్ని సాక్ష్యాధారాలతో బయట పెట్టడంతో పాటు అడిషనల్ కలెక్టరుకు ఫిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. దీంతో విచారణ జరిపిన ఉన్నతా అధికారులు హాస్టల్ వార్డెన్ నరేందర్ రెడ్డి , సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఉద్యోగిని మహేష్ బాబు సస్పెండ్ చేస్తూ,ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అవినీతి అధికారుల సస్పెండ్ తో బీసీ పొలిటికల్ జేఏసీ ఖాతాలో మరో విజయం సమోదయిందని తెలిపారు. గతంలో ఎంతో మంది అవినీతి అధికారుల భరతం పట్టడం జరిగిందని, బీసీ పొలిటికల్ జేఏసీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం సాగిస్తుందని పేర్కొన్నారు.ప్రజలు కడుతున్న పన్నులతో వేతనాలు పొందుతూ.అవినీతికి పాల్పడుతున్న అధికారులను వెంటపడి మరీ పట్టుకుంటామని, అదేవిధంగా నిజాయితీ గల అధికారులకు వెన్నంటే ఉంటూ వారికి పూర్తి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.బీసీ పొలిటికల్ జెఏసి ఫిర్యాదుతో స్పందించి అవినీతి అధికారులను సస్పెండ్ చేసిన జిల్లా ఉన్నతాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు...

# కౌకూర్‌లో జంక్షన్ అభివృద్ధి, విద్యుత్ పనులపై అధికారులతో చర్చ...

**కౌకుర్ సెప్టెంబర్ 10: (వార్త ప్రతినిధి)**





మైనంపల్లి హనుమంత్ రావు డైనమిక్ నాయకత్వంలో యాప్రాల్ డివిజన్‌లోని కౌకూర్‌లో ప్రజా అవసరాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ తెలిపారు.

ముందుగా కౌకూర్ గ్రామ పెద్దలతో కలిసి కౌకూర్ బస్ స్టాప్ జంక్షన్‌ను పరిశీలించి, జంక్షన్ అభివృద్ధిపై వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు. ప్రజలకు, వాహనదారులకు సౌకర్యవంతంగా ఉండేలా జంక్షన్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం TSSPDCL సైనిక్‌పురి డివిజన్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (DEE)లిని కలిసి కౌకూర్ బస్ స్టాప్ జంక్షన్ అభివృద్ధిలో భాగంగా పోల్స్ షిఫ్టింగ్‌పై చర్చించారు.

సమాల లక్ష్మీ నగర్ లో కొత్త 11ఖఎ లైన్‌ను సబ్‌స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ఫీడర్ స్ట్రింగింగ్ పనుల వల్ల చిన్న వెడల్పు గల రోడ్లు ఉన్న సమాల లక్ష్మీ నగర్ చివరి వీధికి ఇబ్బందులు, నష్టం కలిగే అవకాశం ఉందని ఐజుజు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ప్రత్యామ్నాయంగా భారత్ నగర్ సబ్‌స్టేషన్ వైపు ఫీడర్‌ను తీసుకెళ్లే మార్గాన్ని పరిశీలించాలని కోరారు.

ద ఈ కార్యక్రమంలో ధర్మారావు, గొమారం అంజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శివరాజ్, సతి రెడ్డి, వేణు గౌడ్, సమాల మాధవ్ రెడ్డి, విజయ్ కుమార్, షేపర్తి శంకర్, ప్రభాకర్ రెడ్డి, మెట్టు బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వర్తించాలి: జిల్లా ఎస్పీ

- మద్యపాన వ్యసనానికి బానిసై చికిత్స అనంతరం కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ కౌన్సిలింగ్
- మార్పు అనేది మన నుంచే ప్రారంభం కావాలి జిల్లా ఎస్పీ
- ఎస్పీ కౌన్సిలింగ్‌తో సంతోషం వ్యక్తం చేసిన కానిస్టేబుళ్లు,ఇకపై మార్పుతో జీవిస్తామని హామీ
- వనపర్తి జిల్లా ఎస్పీ సునితరెడ్డి, ఐపీఎస్

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 మీ వార్త**





వనపర్తి జిల్లా ఏఆర్ పోలీస్ కార్యాలయంలో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న కిరణ్, నరసింహ మద్యపాన వ్యసనానికి లోనై కుటుంబ సభ్యులకు ఇబ్బందులు కలిగిస్తున్న విషయం వారి భార్యలు, కుటుంబ సభ్యుల ద్వారా పోలీసు శాఖ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసుశాఖ మానవతా దృక్పథంతో స్పందించి, వారిలో సానుకూలమైన మార్పు తీసుకురావడంతో పాటు వారి కుటుంబ జీవితం సంతోషంగా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టి ఇందులో భాగంగా కిరణ్, నరసింహ లను హైదరాబాద్‌లోని డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించి నెల రోజుల పాటు అవసరమైన చికిత్స అందించారు. చికిత్స అనంతరం గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునితరెడ్డి, ఐపీఎస్, వారిని ప్రత్యేకంగా పిలిపించి ఆత్మీయంగా కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...పోలీసు సిబ్బంది సంక్షేమం అనేది కేవలం వారి విధులకు మాత్రమే పరిమితం కాదని, వారి ఆరోగ్యం, కుటుంబ సంతోషం, మానసిక ప్రశాంతత, భవిష్యత్తు కూడా పోలీసు శాఖకు ముఖ్యమేనని తెలిపారు. మద్యపానం వంటి వ్యసనాలు ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబాన్ని ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. సమస్యను శిక్షతో చూడటం కంటే.అవసరమైన సమయంలో చికిత్స, కౌన్సిలింగ్, ఆత్మీయతతో వారికి అండగా నిలిచి మంచి మార్పు తీసుకురావడమే పోలీసు శాఖ లక్ష్యం. మీరు ఇప్పటికే చికిత్స పొందారు. ఆ చికిత్స ద్వారా వచ్చిన మంచి మార్పును జీవితాంతం కొనసాగించాలి. ఇకపై మద్యపానానికి పూర్తిగా దూరంగా ఉండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, భార్యా పిల్లలకు ప్రేమ, భరోసా కల్పించాలి. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా, మర్యాదగా వ్యవహరిస్తూ విధుల్లో క్రమశిక్షణ, బాధ్యత, అంకితభావంతో పనిచేయాలి. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వర్తించాలి. కుటుంబంలో ప్రశాంతమైన వాతావరణం ఉంటేనే విధుల్లో కూడా మరింత ఏకాగ్రతతో, సమర్థవంతంగా సేవలందించగలుగుతారని. జీవితంలో ప్రతి ఒక్కరికీ తప్పులు జరిగే అవకాశం ఉంటుంది. అయితే ఆ తప్పును గుర్తించి, దానిని సరిదిద్దుకుని మంచి మార్పు దిశగా అడుగు వేయడమే నిజమైన విజయం. గతాన్ని పక్కన పెట్టి.. ఈ రోజు నుంచే కొత్త జీవితానికి శ్రీకారం చుట్టాలి. మంచి భర్తగా, మంచి తండ్రిగా, మంచి కుటుంబ సభ్యుడిగా, బాధ్యతాయుతమైన పోలీసు ఉద్యోగిగా ముందుకు సాగాలి. మీరు ఆరోగ్యంగా, మానసికంగా ప్రశాంతంగా, కుటుంబంతో సంతోషంగా ఉండటం మీ కుటుంబానికే కాదు.పోలీసు శాఖకు కూడా ఎంతో మేలు చేస్తుంది. మీ మంచి భవిష్యత్తుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని జిల్లా ఎస్పీ సునితరెడ్డి, ఐపీఎస్, భరోసా కల్పించారు.జిల్లా ఎస్పీ తమపై చూపించిన ప్రత్యేక శ్రద్ధకు, తమ కుటుంబ సమస్యను అర్థం చేసుకుని చికిత్స అందించడంతో పాటు వ్యక్తిగతంగా కౌన్సిలింగ్ ఇచ్చినందుకు ఏఆర్ కానిస్టేబుళ్లు కిరణ్, నరసింహ లు సంతోషం మరియు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఇకపై మద్యపానానికి పూర్తిగా దూరంగా ఉంటామని, చికిత్స ద్వారా తమలో వచ్చిన మంచి మార్పును కొనసాగిస్తామని, భార్యా పిల్లలు, కుటుంబ సభ్యులతో ప్రేమగా, ఆప్యాయంగా, సంతోషంగా జీవిసస్తూ తోటి ఉద్యోగులతో మర్యాదగా, స్నేహపూర్వకంగా మెలుగుతూ విధుల్లో క్రమశిక్షణ పాటిస్తామని కానిస్టేబుళ్లు ఎస్పీ కి హామీ ఇచ్చారు. వారి మాటలకూ ఎస్పీ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు...

# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన ఆకారపు అరుణ్ పటేల్

**వెంకట్ రెడ్డి నగర్, సెప్టెంబర్ 10 ( మన మీ వార్త):**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్‌లో రజక సంఘం అధ్యక్షుడు నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొని ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అరుణ్ పటేల్ మాట్లాడుతూ.. "మన భూమిని, మన కష్టం, మన పంట, మన హక్కులను ఎవడో గుంజుకుంటే ఊరుకోవద్దు.. తిరగబడాలె" అంటూ ఐలమ్మ ప్రపంచానికి పోరాట స్ఫూర్తిని చాటిచెప్పారని అన్నారు. బహుజనుల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని, ఆమె అందించిన స్ఫూర్తి కలకాలం నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు నర్సింగ్, ప్రధాన కార్యదర్శి మద్దూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ చారి, జాంగీర్, కాళివాసులు, గడ్డం సాయి, శంకర్, యాకాంత్, సుధాకర్, వెంకటేష్ గుప్తా, నవీన్, ఎల్లా చారి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎం. అంజయ్య, మల్లేష్, లక్ష్మయ్య, మడికట్ల శ్రీనివాస్, రాములు, అశోక్, జి. శ్రీనివాస్, కృష్ణ గౌడ్, మహేష్, ఎన్. సత్యనారాయణ, అంబదాస్ తదితరులు ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ రజక సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. రజక సంఘం సభ్యులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిట్స్ పిలానీ హైదరాబాద్ విద్యార్థుల ప్రతిభ:

**- డిఫెన్స్-టెక్ స్టార్టప్ 'బీజన్ టెక్' ఆవిష్కరణలు**

**జవహర్ నగర్, సెప్టెంబర్ 10:(వార్త ప్రతినిధి)**








బిట్స్ పిలానీ జవహర్ నగర్ హైదరాబాద్ క్యాంపస్‌లో విద్యార్థుల ఇంజనీరింగ్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమైన ఒక ఆలోచన, భారత సాయుధ బలగాల (భారత సైన్యం) కోసం ఆధునిక స్వయంప్రతిపత్తి (ఆటోనోమౌస్ ) సాంకేతికతలను అభివృద్ధి చేసే స్టార్టప్‌గా రూపాంతరం చెందింది. బిట్స్ హైదరాబాద్‌లోని 'కోరస్ ' ల్యాబ్ వేదికగా అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు నమన్ కాస్లీవాల్, శివ్ పాటిల్ ప్రతిపాదనలతో 'బీజన్ టెక్' స్టార్టప్‌ను స్థాపించారు. సైనిక పరికరాలకు కృత్రిమ మేధస్సు మరియు స్వయంప్రతిపత్తిని అందించడమే లక్ష్యంగా వీరు పనిచేస్తున్నారు.

మొదటి విజయం: ఇస్రో రోబోటిక్స్ ఛాలెంజ్‌లో నావిగేషన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసి ఫైనల్స్‌కు చేరడం ద్వారా ఈ బృందం గుర్తింపు పొందింది. అనంతరం పొఖ్రాన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఆర్మీ డిజైన్ బ్యూరో కోసం డ్రోన్ స్వార్మ్ గ్రౌండ్ స్టేషన్‌ను విజయవంతంగా ప్రదర్శించింది. బీజన్ ఆటోనామస్ నావిగేషన్ మోడ్యూల్ జీపీఎస్ లేని లేదా జీపీఎస్ సిగ్నల్స్ జామ్ అయ్యే ప్రతికూల వాతావరణంలో కూడా డ్రోన్లు సురక్షితంగా ప్రయాణించేలా 'విజన్-బేస్డ్' ఎడ్జ్-కంప్యూటింగ్ మోడ్యూల్‌ను రూపకల్పన చేశారు. ఈ సాంకేతికతపై సైన్యానికి చెందిన 8 విభాగాలు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేశాయి.

ఆటోనామస్ ఆర్టిలరీ పొజిషనింగ్ సిస్టమ్ పాత రకం ఆర్టిలరీ (ఫిరంగుల) పొజిషనింగ్‌ను కంప్యూటర్ విజన్, ఆటోమేటెడ్ మోటార్స్ సాయంతో వేగవంతంగా కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించేలా ఆధునీకరిస్తుంది.

మార్కెట్ ప్రగతి: ఈ ఆర్టిలరీ సిస్టమ్ కోసం స్టార్టప్‌కు రూ,20 లక్షల విలువైన ఎంవీపీ ఆర్డర్ లభించింది. అలాగే పరిశోధన మరియు నిపుణుల మార్గదర్శకత్వం కోసం నిర్వహించిన 'క్యూరియాసిటీ 2025' పోటీలో విజేతగా నిలిచి రూ,25 లక్షల గ్రాంట్‌ను సొంతం చేసుకుంది. ఆర్మీతో భాగస్వామ్యం: వీరి 'ప్రచండ్ స్వార్మ్ గ్రౌండ్ స్టేషన్' సాఫ్ట్‌వేర్ ప్రస్తుతం ఇండియన్ ఆర్మీ యొక్క సదరన్ కమాండ్‌లో సేవలు అందిస్తోంది.

నమన్ కాస్లీవాల్: బిట్స్ హైదరాబాద్ టెక్నికల్ సెక్రటరీ, ఐఐటీ బొంబాయి రోబోవార్స్ రన్నరప్ రెండు పేటెంట్ల అధిపతి. శివ్ పాటిల్: క్యాంపస్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్‌లో విశేష అనుభవం కలిగిన సాంకేతిక నిపుణుడు.

భారతదేశ రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు రక్షణ దళాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ బిట్స్ విద్యార్థుల ప్రతిభ ఎంతో దోహదపడుతోంది.

# సాయుధ పోరాటంలో ధైర్య సాహసాలు చూపిన వీరనారి చాకలి ఐలమ్మ

**- మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా**

**- జవహర్ నగర్ లో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి**

**జవహర్‌నగర్ సెప్టెంబర్ 10:(వార్త ప్రతినిధి)**

జవహర్‌నగర్ అంబేద్కర్ నగర్ ధోబీఘాట్ వద్ద వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జోహార్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సదానంద్, మాజీ కార్పొరేటర్లు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కూతడి సాయికుమార్, నాయకులు మారగొని వెంకటేష్, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా శాగంటి వెంకటేష్ మాట్లాడుతూ, సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలు చూపిన ఐలమ్మ స్ఫూర్తితో రజకుల హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వం దృష్టికి పలు కీలక డిమాండ్లను తీసుకెళ్లారు,



రజకులకు విద్యా, ఉద్యోగ, పారిశ్రామిక రంగాలలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తగిన అవకాశాలు కల్పించాలి. ట్యాంక్ బండ్‌పై విగ్రహం: హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి, దానిని పార్లమెంటుకు పంపి ఆమోదింపజేయాలి.

ఉచిత విద్యుత్ బిల్లులు: రజకుల ఉచిత విద్యుత్ మీటర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మైలారం జనార్ధన్, పోలాస సాయికుమార్, పొలాస అశోక్, పోలాస కిరణ్, చీమల కొండూరు యాదగిరి, అబ్బగోని రాజు, చిట్యాల సత్తయ్య, సిద్దయ్య, కే గిరి, ఎం ఉపేందర్, ఎల్లమ్మ, బుచ్చమ్మ, నరసమ్మ,కవిత,తదితరులు స్థానిక రజక సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు.

# పీహెచ్‌సీల్లోనే పాము కాటుకు తక్షణ వైద్యం








**- గర్భిణుల్లో రక్తహీనతను గుర్తించి మెరుగైన చికిత్స అందించాలి.**

**- పీహెచ్‌సీల్లో మందుల కొరత ఉండొద్దు**

**- కడుకుంట్ల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**- పదో తరగతిలో '100%' టార్గెట్**

**- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**

**- పత్యేక తరగతులతో వంద శాతం ఫలితాలు**

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 మీ వార్త**

వనపర్తి రూరల్ : కడుకుంట్ల గ్రామం లో పాము కాటు బాధితులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే తక్షణ వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్యాధికారులను ఆదేశించారు. అవసరమైన మందులు, యాంటీ స్నేక్ వెనం (ఏఎస్‌వీ) ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పాము కాటు కేసుల్లో ఏమాత్రం జాప్యం చేయకుండా ప్రాథమిక చికిత్స అందించాలని, పరిస్థితి తీవ్రంగా ఉంటే ఉన్నత స్థాయి ఆసుపత్రికి వెంటనే తరలించేలా సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.వనపర్తి మండలం కడుకుంట్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పాము కాటు కేసుల నిర్వహణపై వివరాలు సేకరించారు. ఏఎస్‌వీ నిల్వలు ఎంత ఉన్నాయి? ఎన్ని కేసులకు వినియోగించారు? పాము కాటు బాధితుడు వచ్చిన వెంటనే ఎలాంటి వైద్య ప్రక్రియ చేపడుతున్నారు? తదితర అంశాలపై ఆరా తీశారు.గర్భిణులపై ప్రత్యేక దృష్టి,పీహెచ్‌సీ పరిధిలోని గర్భిణుల ఆరోగ్య పరిస్థితిపై కూడా కలెక్టర్ సమీక్షించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులను ముందుగానే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్యుల సూచన మేరకు మందులు అందించడంతోపాటు పోషకాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలు తీవ్రరూపం దాల్చకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.ఆసుపత్రిలో పారిశుధ్యం మెరుగుపర్చాలి,ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డులు, చికిత్స గదులు, మరుగుదొడ్లలో నిరంతరం పారిశుధ్యాన్ని పాటించాలని ఆదేశించారు. రోగులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు.



**పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలి...**

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ,కడుకుంట్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలను కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతిలో ఈ ఏడాది జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ముఖ్యంగా ఫిజిక్స్, గణితం, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.ప్రత్యేకంగా రూపొందించిన మెటీరియల్‌ను వినియోగించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని, విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా అదనపు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు విద్యార్థులు క్రీడలు ఆడుకునేందుకు మైదానాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లకు సీఐ కౌన్సెలింగ్

**చిట్యాల, సెప్టెంబర్ 10 (మీ వార్త :)**




మండల పరిధిలో అతివేగంగా వెళ్తూ సరైన పత్రాలు లేని ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లకు చిట్యాల సీఐ ఎడ్ల సతీష్ ఎస్సై పోచంపల్లి సతీష్‌తో కలిసి గురువారం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ



సందర్భంగా సరైన డాక్యుమెంట్లు మరియు పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు (ఫైన్లు) విధించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలను అతివేగంగా నడపరాదని ట్రాక్టర్లకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు విధిగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై రవాణా చేసేటప్పుడు ఇసుక ట్రిప్పులను తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లతో కప్పి రవాణా చేయాలని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు మరింత కఠినంగా ఉంటాయని డ్రైవర్లకు తేల్చిచెప్పారు.

## SIR హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ప్రక్రియలో భాగంగా గురువారం ఎనుమాముల పరిధిలోని బాలాజీ నగరలో నిర్వహిస్తున్న హియరింగ్ విధానాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ పరిశీలించారు.





ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా వచ్చిన అభ్యంతరాలు, దావాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన వారి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిర్వహించాలని ఆదేశించారు.

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమాచారం, సహాయాన్ని అందించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యవేక్షణ లో వరంగల్ ఆర్డీవో మరియు ఇ ఆర్వో ఓ వర్ధన్నపేట ఆర్డీవో సుమ.. ఆర్డీవో డి ఏ ఓ మరియు ఏ. ఇ.ఆర్.ఓ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం

**-అర్హులందరికీ రేషన్ కార్డులు**

**-సన్న బియ్యంతో కడుపునిండా అన్నం తింటున్న పేద ప్రజలు**

**-రేషన్ స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో అంకుశాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు**

**చిట్యాల సెప్టెంబర్ 10 (మీవార్త )**



ప్రజా పాలనలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ..నిరుపేద ప్రజల పాలిట దైవంగా మారాడని, అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులను అందజేసి, సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినేలా చేశాడని అంకుశ పురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు అన్నారు. గురువారం అంకుషాపురం గ్రామంలో రేషన్ స్మార్ట్ కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ కార్డ్ ఉన్న ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల సన్నబియ్యాన్ని అందిస్తూ..పేద ప్రజలు కడుపునిండా అన్నం తినేలా చేసి..రాష్ట్ర ప్రజలందరికీ అన్నదాతగా పేరు ప్రఖ్యాతులు పొందాడన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు ప్రజలంతా అండగా నిలిచి..ఆయన నాయకత్వాన్ని మరింత బలపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గజ్జి కుమారస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు




**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 10, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కేవలం హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటం కాదని, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని అన్నారు.

## రేపు బీసీల ధర్మ పోరాట దీక్ష

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 10, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



ఈ నెల 11న పులాంగ్ చౌరస్తాలోని గల అంబేడ్కర్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్మదీక్ష కార్యక్రం చేపడుతున్నామని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. గురువారం నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు బీసీలను మోసం చేసే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని, నయవంచను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, కేంద్రాల్లో.... "బీసీల ధర్మ పోరాట దీక్ష" చేపట్టనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 1-5- 2025 న నిర్ణయం తీసుకొని ప్రకటించిందని, కానీ ఇప్పుడు కులగణన శాస్త్రీయమైన పద్ధతిలో చేయకుండా, ఓబీసీ కుటుంబాలను లెక్కించకుండా, బీసీ కాలం లేకుండా, ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ లేకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు. రెండవసారి అప్పుడే జాతీయ జన గణన ఆగస్టు 17వ తేదీ నుండి ప్రారంభం మొదలుపెట్టిందన్నారు. కావున ఈ ధర్మ పోరాట దీక్షలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి బీసీల న్యాయమైన డిమాండ్ ను వినిపించాలని, కేంద్ర ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాలను ఉద్ధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, కొయ్యాడ శంకర్, శ్రీలత, కొట్టూర్ చంద్రకాంత్, సాయి, బసవ, రేఖ, దేశాయి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాను అభ్యర్థుల పరిశీలనార్థం విడుదల చేసిన ఎన్నికల అధికారి(డిసిఓ) నీరజ,

మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లా సహకార అధికారి (డీసీఓ) నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల సభ్యులు వారి వారి పేర్ల పరిశీలనార్థం ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయం, డీఎంహెచ్ఓ కార్యాలయంలోని రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం లో, నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు వారు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాను సభ్యులు పరిశీలించుకొని , ఏవైనా అభ్యంతరాలు, చేర్పులు లేదా సవరణలు ఉంటే నిర్ణీత గడువు అనగా జిల్లా పరిషత్ కార్యాలయం నందు సెప్టెంబర్ 15,2026 న సమర్పించాలని ఎన్నికల అధికారి డీసీఓ నీరజ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సూచించారు.

## హనుమకొండ కాజీపేట బస్ స్టేషన్ కు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.






ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రతిపాదిత కాజీపేట శాశ్వత ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణానికి రైల్వేకు సంబంధించిన ప్రతిపాదిత స్థలాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం పరిశీలించారు. ప్రస్తుతం సిటీ బస్సుల రాకపోకలు కొనసాగుతున్న రైల్వే స్టేషన్ ముందు ఉన్న స్థలాన్ని, రైల్వే పాఠశాల స్థలం, రైల్వే స్టేడియం ప్రాంతంతో పాటు, స్టేడియానికి ఎదురుగా ఉన్న రైల్వేకు చెందిన సుమారు ఎకరం భూమిని కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాజీపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న హైదరాబాద్ కు వెళ్లే ఆర్టీసీ బస్సులు ఆగే బస్టాండ్ ను కలెక్టర్ పరిశీలించారు. కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద శాశ్వత బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన రైల్వే శాఖ ద్వారా ప్రతిపాదిత భూమిని సమకూర్చుకోవడం, రైల్వే శాఖతో భూమి మార్పిడి ప్రక్రియను పూర్తి చేయడం, తదితర అంశాలను చర్చించారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ ఆర్ఎం భవానీ ప్రసాద్ , డిప్యూటీ ఆర్ఎం కిషన్ రావు, డిఎం ధరమ్ సింగ్, కాజీపేట తహసిల్దార్ రాజు, రైల్వే శాఖ ఇన్స్పెక్టర్ ఆఫ్ వర్క్స్ శ్రీనివాస్, కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన

కాసిపేట, సెప్టెంబరు 10: (మన మీ వార్త మండల ప్రతినిధి)



అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్)పై కాసిపేట-1 ఇంక్లైన్‌లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెస్క్యూ ఇన్‌చార్జి రామ్‌మోహన్ ఆధ్వర్యంలోని రెస్క్యూ బృందం ఉద్యోగులు, అధికారులకు సీపీఆర్‌పై ప్రాక్టికల్ డెమాన్‌స్ట్రేషన్‌తో పాటు హ్యాండ్స్‌ఆన్ శిక్షణ ఇచ్చింది.సీపీఆర్ ఎప్పుడు చేయాలి, బాధితుడి పరిస్థితిని ఎలా గుర్తించాలి, ఛాతీపై కంప్రెషన్స్ ఎలా చేయాలి, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై రెస్క్యూ సిబ్బంది వివరించారు. అనంతరం ఉద్యోగులు, అధికారులు స్వయంగా సీపీఆర్ చేసేలా శిక్షణ అందించారు.మేనేజర్ డి.సతీష్ మాట్లాడుతూ.. గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, అత్యవసర సమయంలో వైద్యసాయం అందేలోపు సకాలంలో సరైన సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఉద్యోగి ప్రాణరక్షక నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ వి.రాజేందర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నీటి వనరులు వృధా కాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 10, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-




ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో, అందుబాటులో ఉన్న నీటి వనరులు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమీక్ష జరిపారు. వివిధ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వల గురించి ఇరిగేషన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే శ్రీరాంసాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో అతి తక్కువ నీటి నిల్వలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా చుక్క నీరు సైతం వృధా కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి అవసరాలకు నీటిని నిలువ ఉంచుతూ, పంటలను కాపాడేందుకు వీలుగా రెండు తడుల వరకు సాగు నీటిని విడుదల చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాలు చివరి ఆయకట్టు వరకు చేరేలా గట్టి నిఘా ఉంచాలని, నెల రోజుల పాటు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ నీటి నిల్వలు వృధా కాకుండా చూడాలని సూచించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలలో ఎంతమాత్రం రాజీ పడబోమని, నీటి వృధా జరిగి పంటలు ఎండితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని తేల్చి చెప్పారు. నీటి వృధాను నిలువరించేందుకు అవసరమైన చోట కాలువలు, తూముల మరమ్మతులు వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, ఈ పనులకు కావాల్సిన నిధులను సమకూరుస్తామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.కాగా, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఖరీఫ్ పంట సేకరణకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వీలుగా గోడౌన్ లలో నిలువ ఉన్న బియ్యం నిల్వలను నిర్దేశిత ప్రాంతాలకు వేగంగా తరలించాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకుంటున్న బాలబాలికలకు ఏకరూప దుస్తులను త్వరితగతిన అందించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో యూనిఫాంలు కుట్టి అందించేలా స్వయం సహాయక సంఘాలకు బాధ్యతను అప్పగించడం జరిగిందని, వారు సకాలంలో దుస్తులు కుట్టి ఇచ్చేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రాణం అమూల్యం

- ఆత్మహత్యల నివారణకు సమాజం సమిష్టిగా కృషి చేయాలి
- నర్సింగ్ విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన
- బాధలో ఉన్నవారి మాటలను ఓపికగా వినాలి
- మానసిక ఆరోగ్య సహాయానికి 14416
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 మీ వార్త





వనపర్తి టౌన్ : ఆత్మహత్యల నివారణకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆరోగ్య నిపుణులు సమిష్టిగా కృషి చేయాలని వైద్యాధికారులు సూచించారు. ప్రతి ప్రాణం విలువైనదేనని, ఆత్మహత్యపై సమాజంలో ఉన్న దృక్పథాన్ని మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ సూచన మేరకు వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రిలో నర్సింగ్ విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆత్మహత్య ఆలోచనలను గుర్తించాలి,మానసిక ఒత్తిడి, నిరాశ, ఆందోళన వంటి సమస్యలతో బాధపడుతున్న వారిని ముందుగానే గుర్తించాలని సూచించారు. బాధలో ఉన్న వ్యక్తిని ప్రేమగా పలకరించి, వారి సమస్యలను ఓపికగా వినడం ద్వారా వారికి మానసికంగా అండగా నిలవాలని తెలిపారు. ఆత్మహత్య ఆలోచనలు కలిగిన వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలివేయకూడదని సూచించారు.మాట వినడం'తోనే పెద్ద సాయం,బాధలో ఉన్న వ్యక్తి సమస్యను తేలికగా తీసుకోకుండా అతడి మాటలను శ్రద్ధగా వినాలని, అవసరమైనప్పుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆరోగ్య నిపుణుల సహాయం తీసుకునేలా ప్రోత్సహించాలని అవగాహన కల్పించారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సహాయం కోసం టెలె - మానస్ టోల్‌ఫ్రీ నంబర్ 14416ను వినియోగించుకోవాలని సూచించారు.నర్సింగ్ విద్యార్థులకు అవగాహన,ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జావేద్, జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మారుతి నందన్, సైకియాట్రిస్ట్ డాక్టర్ పుష్పలత, నర్సింగ్ సూపరింటెండెంట్ గౌరీదేవి, వెంకటలక్ష్మి నర్సింగ్ విద్యార్థులకు ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించడం, బాధితులకు అండగా నిలవడంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎన్‌సీడీ టీం సభ్యులు శ్రీనివాస్ కొండ, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను పెంపొందించుకోవాలి జిల్లా ఎస్పీ

- ఇంటర్ స్కూల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించిన విద్యార్థులు
- విజేతలను అభినందించి మెమెంటోలు అందజేసిన
- వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 మీ వార్త





వనపర్తి టౌన్ : క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఓటమిని సైతం సానుకూలంగా స్వీకరించి విజయానికి నిరంతరం కృషి చేసే మనస్తత్వాన్ని అలవర్చుతాయని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 8వ ఎడిషన్ ఆర్జె ఇంటర్ స్కూల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్--2026లో అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించిన రెయిన్ బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అభినందించారు. క్రీడల్లో ప్రతిభను చాటుతూ పాఠశాలకు, వనపర్తి జిల్లాకు పేరు తీసుకువచ్చిన విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించి వారికి మెమెంటోలు అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థుల జీవితంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విజయం అనేది ప్రతిభతో పాటు నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతోనే సాధ్యమవుతుంది. విద్యార్థులు చదువుతో పాటు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రతిరోజూ సాధన చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి వనపర్తి జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంపై పాఠశాల యాజమాన్యం , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్కేటింగ్ కోచ్‌లు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విజేత విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించి వనపర్తి జిల్లాకు మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు...

## యువకులకు వాలీబాల్‌లు అందజేత

కాసిపేట, సెప్టెంబరు 10: (మన మీ వార్త మండల ప్రతినిధి)



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్యపై దృష్టి సారించాలనే ఉద్దేశంతో కాసిపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కనుకుల రాకేష్ చేపట్టిన 'నషా ముక్త్' కార్యక్రమంలో భాగంగా గురువారం దేవాపూర్, మద్దిమాడ గ్రామాల యువకులకు వాలీబాల్‌లను అందజేశారు.ఈ సందర్భంగా కనుకుల రాకేష్ మాట్లాడుతూ.. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా క్రీడలు, చదువుపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలపై ఆసక్తిని ఇతర యువకుల్లోనూ పెంపొందించేలా తమ క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. యువత ఆరోగ్యకరమైన మార్గంలో ముందుకు సాగేందుకు 'నషా ముక్త్' కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కోఆర్డినేటర్ (జేబీఎం) ప్రవీణ్‌బాబు, శ్రీనివాస్, సతీష్, కేశవ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- పర్యావరణ హితమైన వినాయక చవితిని జరుపుకోవాలి
- కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి
- ప్రకృతి వనరులను కాపాడుకుందాం జిల్లా కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





పోటీ లు వద్దు ఆధ్యాత్మిక మార్గం లో నవరాత్రులు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి ఈ వినాయక చవితికి మట్టి గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించాలని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణేశ్ విగ్రహాలను గురువారం కుడా కార్యాలయంలో హన్మకొండ జిల్లా కలెక్టర్, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి అధికారులు, సిబ్బందికి కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ... వినాయక చవితి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పండుగను జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ద్వారా మన సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు చెరువులు, కుంటలు, జలవనరులను కాలుష్యం నుంచి రక్షించవచ్చన్నారు

రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, జలచరాలు, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. అందువల్ల సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణేశ్ విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు.

భక్తితో గణపతిని ఆరాధిద్దామని. బాధ్యతతో ప్రకృతిని కాపాడుదామని. మన వినాయకుడు మట్టితో వస్తే.. మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి మిగులుతుందని సుధారాణి పేర్కొన్నారు.

ప్రతి కుటుంబం, ప్రతి కాలనీ, ప్రతి గణేష్ మండపం మట్టి గణపతులనే ప్రోత్సహించి పర్యావరణహితమైన వినాయక చవితి నిర్వహణకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అధికారులు, సిబ్బంది మాత్రమే కాకుండా ప్రజలందరూ ఈ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ...

రకరకాల రంగులతో, రసాయనాలతో తయారు చేసే వినాయకులకు పూజ చేసి చెరువులను అలాగే పర్యావరణ కాలుష్యం చేయకుండా మట్టి వినాయకులనే అందులో నీటి ఎద్దడి వల్ల తక్కువ ఎత్తు ఉన్న వినాయకులనే ప్రతిష్టించాలన్నారు

ఒకప్పుడు వినాయకుణ్ణి తయారు చేయడానికి..చెరువు మట్టి వాడి మళ్ళీ.. అందులోనే నిమజ్జనం చేసేవారాని కలెక్టర్ తెలిపారు

మళ్ళీ అలాంటి రోజులు రావాలని పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలుసుకోవాలన్నారు

ప్రకృతి ని మనం కాపాడుకోవలిసిన అవసరం ఉందన్నారు

వివిధ కాలనీలో ఏర్పాటు చేసే మండపాల వద్ద ...ఎంత తక్కువ వీలు అయితే అంతా తక్కువ ఎత్తు విగ్రహాలను పెట్టి పూజించుకోవాలన్నారు

పోటీ లకు పోకుండా ఆధ్యాత్మిక మార్గంలో.. ఆలోచించాలన్నారు

ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సామ్యా నాయక్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీంరావు,పీసీబీ ఈఈ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే పీహెచ్డీ సాధించిన దీపా బానోత్

హైదరాబాద్, సెప్టెంబర్ 10 ( మన మీ వార్త):






కాప్రా ఈసీఐఎల్ కు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పరిశోధక విద్యార్థిని శ్రీమతి డా. దీపా బానోత్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఇద్దరు పిల్లల తల్లిగా, గృహిణిగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పొందడం అభినందనీయం. డా.దీపా బానోత్ "తెలంగాణలో ఎంపిక చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగుల సంతృప్తిపై తులనాత్మక అధ్యయనం (తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన పబ్లిక్ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో ఉద్యోగుల సంతృప్తిపై తులనాత్మక అధ్యయనం)" అనే అంశంపై పరిశోధన జరిగింది. ఉన్నత విద్యా సంస్థల్లో ఉద్యోగుల సంతృప్తికి తగిన సూచనలను కూడా ప్రతిపాదించారు. ఈ పరిశోధనను డా. వి .సమున్నత పర్యవేక్షణలో పూర్తి చేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరాములు, డీన్ ప్రొఫెసర్ జహంగీర్, డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ విద్యాసాగర్ రావు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు సిబ్బంది డా. దీపా బానోత్‌ను అభినందించారు. ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబ బాధ్యతలను (పెద్ద కుమారుడు ఎంబీబీఎస్ మరియు చిన్న కుమారుడు ఇంజనీరింగ్) చదువుతున్న సమయంలోనూ కుటుంబ భాధ్యతలు చూసుకుంటూ పీహెచ్‌డీ సాధించడం ద్వారా దీపా బానోత్ తన సంకల్పం, పట్టుదల, కృషితో కుటుంబ బాధ్యతలు ఉన్నా ఉన్నత లక్ష్యాలను సాధించినట్లు నిరూపించారు. ఈ సందర్భంగా డా. దీపా బానోత్ తన విజయానికి సహకరించిన తన భర్త రవి తేజకు, కుటుంబ సభ్యులకు మరియు తన పరిశోధన పర్యవేక్షకురాలు డా.వి. సమున్నతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధన సమయంలో వారు అందించిన నిరంతర ప్రోత్సాహం, సహకారం తన పీహెచ్డీ ప్రయాణంలో కీలకమని ఆమె పేర్కొన్నారు.ఆమె సాధించిన ఈ విజయం కుటుంబ బాధ్యతలతో పాటు ఉన్నత విద్యను కొనసాగించాలని ఆకాంక్షించే మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# జనగామ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి:

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలి
- మహిళలు తమ హక్కుల కోసం నిర్భయంగా ముందుకు రావాలి: చిట్యాల శ్వేత
- ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు

మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.







గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు, చాకలి ఐలమ్మ మనుమరాలు చిట్యాల శ్వేత హాజరై, చాకలి ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చెరగని ముద్ర వేసిన గొప్ప మహిళా యోధురాలని అన్నారు. సామాజిక అన్యాయం, జమీందారీ వ్యవస్థ, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడి అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. 1895లో జన్మించిన చాకలి ఐలమ్మ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. విస్నూర్ దేశ్‌ముఖ్ దోపిడీకి వ్యతిరేకంగా ఆమె చేసిన సాహసోపేతమైన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం, రైతాంగ ఉద్యమాల్లో ఆమె పోషించిన పాత్ర మహిళల ధైర్యసాహసాలకు నిదర్శనమని కొనియాడారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు, చాకలి ఐలమ్మ మనుమరాలు చిట్యాల శ్వేత మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ ఆత్మగౌరవానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష గుర్తింపు ఇవ్వడం సంతోషకరమన్నారు. తనను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట చరిత్రను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె పేరు భారతదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ గౌరవంగా నిలిచిందని, రష్యా, జపాన్, చైనా, సోవియట్ దేశాల్లో కూడా ఆమె పేరుతో గ్రంథాలయాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఆడపిల్ల చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమస్యలను బయటకు చెప్పినప్పుడే న్యాయం జరుగుతుందని, మహిళలు తమ హక్కుల కోసం నిర్భయంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభి గౌడ్, జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహరావు, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వరులు, అధ్యక్షులు కొలిపాక నరసింహులు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఎదునూరి మదార్, ఏఎంసీ ఛైర్మన్ శివరాజ్ యాదవ్, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, దిశ మెంబర్ జనగామ బక్క శ్రీనివాస్, బీసీ కుల సంఘాల నాయకులు, సభ్యులు, ఐడీఓసీ సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గురువారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



మన మీ వార్త సెప్టెంబర్20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



డాక్టర్ బి. రవి రాథోడ్ హెచ్ఐవి క్యూఆర్ కోడ్ పద్ధతిలో అవగాహన శిబిరాలను నిర్వహించాలని సంబంధిత వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు సూచించారు. కురవి, నెల్లికుదురు, మరిపెడ, కేసముద్రం, తొర్రూర్ మండలాల్లోని వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో హెచ్ఐవి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులకు క్యూఆర్ కోడ్ పద్ధతిలో, డ్రాయింగ్ మరియు పోస్టర్ పద్ధతుల్లో హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. హెచ్ఐవి నివారణపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ చురుకుగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ గారు సూచించారు. ఈ సమావేశంలో మెడికల్ అధికారులు, ప్రోగ్రాం అధికారి డా.అర్జున్, జ్యోతి, డిప్యూటీ డెమో రాజ్ కుమార్, సూపర్వైజర్లు, ఎం.ఎల్.హెచ్.పి.లు, తదితరులు పాల్గొన్నారు..

## పుండ్లను నిర్లక్ష్యం చేస్తే ముప్పే..!

నరాల సమస్యలతో వచ్చే పుండ్లపై అప్రమత్తత అవసరం

వ్యాధితో బాధపడేవారు నిర్లక్ష్యం చేయొద్దు - వాస్కులర్ సర్జన్ యశోద డాక్టర్ వినయ్ కుమార్ సూచన

మంచిర్యాల, సెప్టెంబర్ 10 (మన మీ వార్త జిల్లా ప్రతినిధి)




కాళ్ల పుండ్ల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పరిస్థితి తీవ్రంగా మారే ప్రమాదం ఉందని నార్త్ ఇన్ హోటల్ లో పాత్రికేయుల సమావేశంలో వాస్కులర్ సర్జన్ యశోద డాక్టర్ వినయ్ కుమార్ హెచ్చరించారు. నరాలు, రక్తనాళాల సమస్యల కారణంగా కాళ్లపై ఏర్పడే పుండ్లను తొలిదశలోనే గుర్తించి వైద్యులను సంప్రదించాలని సూచించారు. నరాల సమస్యలతో కాళ్లపై పుండ్లు ఏర్పడినప్పుడు నొప్పి, బాధ తక్కువగా ఉండటంతో చాలామంది వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇది ప్రమాదకరమని డాక్టర్ తెలిపారు. రక్తప్రసరణ సరిగా లేకపోవడం, నరాల పనితీరు దెబ్బతినడం వంటి కారణాలతో పుండ్లు మానేందుకు ఎక్కువ సమయం పడుతుందని పేర్కొన్నారు. కాళ్లపై చిన్న గాయం, పుండు కనిపించిన వెంటనే వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. పుండ్లను స్వయంగా మందులతో చికిత్స చేసుకోవడం, నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు. అవసరమైన పరీక్షలు నిర్వహించి కారణాన్ని గుర్తించిన తర్వాతే సరైన చికిత్స అందించాలని చెప్పారు. పుండ్ల విషయంలో ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించేలా చైతన్యం కల్పించడం ఎంతో అవసరమని యశోద ఆసుపత్రి వైద్యులు స్పష్టం చేశారు.

## ములుగు జిల్లా.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలి.

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు మండలం బండారుపల్లిలోని తెలంగాణ గురుకుల పాఠశాల (బాలుర), జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, వసతిగృహం, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, బోధన, భోజన పట్టిక, సరుకుల నిల్వలకు సంబంధించిన నమోదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల, భోజనశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్యాంశాల బోధన, భోజనం, వసతిగృహ సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నిరంతరం పరిశీలిస్తూ, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## -తూప్రాన్‌లో నాలుగు కల్లు దుకాణాలపై తనిఖీలు -- నిషేధిత మత్తు పదార్థం ఆల్ఫాజోలంగా గుర్తింపు

తూ(ప్రాన్/ మనోహరాబాద్ సెప్టెంబర్ 10 మన మీ వార్త ప్రతినిధి





తూ(ప్రాన్ మున్సిపల్ పరిధిలో నిన్న రాత్రి ఈగల్ ఫోర్స్ మరియు మెదక్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు కల్లు దుకాణాలపై తనిఖీలు నిర్వహించారుతనిఖీలలో కల్లులో నిషేధిత మత్తు పదార్థం (ఆల్ఫాజోలం )ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఈ మేరకు సంబంధిత నాలుగు కల్లు దుకాణాల్లో సేల్స్‌మెన్‌లుగా పనిచేస్తున్న కొత్తపల్లి నర్సింహారావు, మాదాసు శ్రీనివాస్ గౌడ్, పంజాల దుర్గాగౌడ్, జాలిగామ సిద్ధిరాములులపై కేసులు నమోదు చేశారు. అలాగే సంబంధిత కల్లు దుకాణాల యజమాని రామకృష్ణ మరియు కల్లు సరఫరాదారు శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్ గౌడ్ పరారీలో ఉన్నారు మొత్తం ఏడుగురిపై యేసు నమోదు గురువారం రోజు నలుగురిని అరెస్టు చేసి రోడ్డులో హాజరు పరిచినట్లు తెలిపారు. నిషేధిత మత్తు పదార్థం ఆల్ఫాజోలం కల్లులో కలపడం, అక్రమంగా సరఫరా చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## మంగళపర్తి లోఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

- బహుజన పోరాటాలకు ప్రతీక

తూ(ప్రాన్ సెప్టెంబర్ 10 మన మీ వార్త ప్రతినిధి.



భావితరాలకు చాకలి ఐలమ్మ ఆదర్శం అణగారిన వర్గాల ఆత్మగౌరవం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను గురువారం మంగళపర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, రజక సంఘం సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.కార్యక్రమంలో రజక సంఘం ప్రధాన కార్యదర్శి చంద పురం శేఖర్ రజక సంఘ నాయకులు యాదయ్య మైసయ్య షేకులు శ్రీనివాస్ రమేష్ ప్రభాకర్ కోట గడ్డ రఘుపతి గొల్ల శ్రీనివాస్ శంకర్రావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

## మట్టి గణపతులను వినియోగించాలి

- వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.






వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. మట్టి గణపతుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన వాల్ పోస్టర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతి విగ్రహాలను ప్రతిఒక్కరూ వినియోగించాలని కోరారు. రసాయనాలు, హానికరమైన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సహజ వనరులను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.
వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించాలని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో డియార్వో విజయలక్ష్మి, పొల్యూషన్ కాలుష్య నియంత్రణ ఇ ఇ సునీత, ఎఇఇ రాజమణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధన ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ పాత్ర కీలకం

**నకిలీ జేఏసీల పట్ల అప్రమత్తంగా ఉండాలి: చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం**




**హైదరాబాద్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రైస్తవుల పక్షాన నిలిచి పోరాడిన ఏకైక సంస్థ 'తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ' మాత్రమేనని ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం చేశారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అప్పటి ప్రధాన జేఏసీ నేతలు ప్రొఫెసర్ కోదండరాం, శ్రీనివాస్ గౌడ్, దేవి వరప్రసాద్, అద్దంకి దయాకర్, మల్లెపల్లి లక్ష్మయ్య, స్వామి గౌడ్ తదితరులతో కలిసి క్రిస్టియన్ జేఏసీ చురుకైన పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి పది జిల్లాల్లో అనేక బహిరంగ సభలు, రాస్తారోకోలు, ధూంధాం వంటి ఉద్యమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర ఆవిర్భావం వరకు నిరంతరం పోరాడామని తెలిపారు. అయితే, ఉద్యమ చరిత్ర లేని కొందరు వ్యక్తులు ప్రస్తుతం కొత్తగా 'తెలంగాణ జేఏసీ' పేరిట తెరపైకి వస్తున్నారని, సమాజం వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. నాటి ఉద్యమంలో క్రిస్టియన్ల తరఫున నిలిచింది తమ సంస్థ ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసరి శ్యామ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల సారయ్య, చిలుకూరి రత్నరాజ్, ఖమ్మం ప్రసాద్, స్టీఫెన్, లుదియా పద్మతో పాటు కరీంనగర్ జిల్లా చైర్మన్ డి. జాన్, జాషువా, బి.ఎ. పాల్, ఉదయ్ కుమార్, సామ్యూల్ రాజ్, బాబన్న, జోసెఫ్ అబ్రహం, శైలేష్, జ్ఞానేందర్, రమేష్, ముప్పిడి వెంకటేష్, జి. భాను, విశాల్ కుమార్, సురేందర్, బాలరాజ్, నోవా, తదితరులు పాల్గొని ఉద్యమాన్ని ముందుండి నడిపించారని ఆయన పేర్కొన్నారు

# ఐదు దశాబ్దాల ఆధ్యాత్మిక ప్రస్థానానికి స్వర్ణోత్సవం

- మూడు రోజుల వేడుకలకు చిన్నజీయర్ స్వామి సమ్మతి
- వనపర్తికి రానున్న చిన్నజీయర్ స్వామి
- వైభవంగా స్వర్ణోత్సవాలు,ముమ్మర ఏర్పాట్లు
- స్వర్ణోత్సవాలకు కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే ఆహ్వానం
- ఆలయ ధర్మకర్తతో కలిసి చిన్నజీయర్‌కు ఆహ్వానం
- ఆహ్వానాన్ని స్వీకరించిన చిన్నజీయర్ స్వామి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 మీ వార్త





వనపర్తి జిల్లా : శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించనున్న స్వర్ణోత్సవ మహోత్సవాలకు చిన్నజీయర్ స్వామి హాజరుకానున్నారు. వచ్చే ఏడాది మార్చి 10, 11, 12 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలకు విచ్చేయాలని ఆలయ ధర్మకర్త రఘునాథాచార్యులు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిన్నజీయర్ స్వామిని ఆహ్వానించారు.ఆహ్వానాన్ని సానుకూలంగా స్వీకరించిన చిన్నజీయర్ స్వామి మార్చి 10, 11, 12 తేదీల్లో వనపర్తికి విచ్చేసి స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొంటానని హామీ ఇచ్చారు. దీంతో ఐదు దశాబ్దాల ఆలయ ఆధ్యాత్మిక ప్రస్థానానికి మరింత వైభవం చేకూరనుంది.ఐదు దశాబ్దాల ఆధ్యాత్మిక ప్రస్థానం,
వనపర్తి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి 50 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో స్వర్ణోత్సవ మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
కుటుంబ సమేతంగా ఆహ్వానం,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కుటుంబ సమేతంగా చిన్నజీయర్ స్వామిని కలిసి స్వర్ణోత్సవాలకు ఆహ్వానించారు. ఆయన సతీమణి శారదారెడ్డి, కుమారుడు నవనీత్‌రెడ్డితో కలిసి స్వామివారిని ఆహ్వానించారు. ఆలయ ధర్మకర్త రఘునాథాచార్యులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను చిన్నజీయర్ స్వామికి వివరించారు.చిన్నజీయర్ స్వామి రాకతో ప్రత్యేక ఆకర్షణ,అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న వనపర్తి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ స్వర్ణోత్సవాలకు చిన్నజీయర్ స్వామి హాజరు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మూడు రోజులపాటు జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. ఆలయ కమిటీ ఇప్పటికే ఏర్పాట్లపై దృష్టి సారించింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఎస్ఎల్ఎన్ రమేష్, తిరుమల మహేష్, వికాస తరంగిణి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలకు 'సలహా' బలం!

- జిల్లా రైతుల సలహా కమిటీకి నూతన కార్యవర్గం
- ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో వనపర్తి నియోజకవర్గానికి 10 మంది రైతులకు అవకాశం
- 30 మందితో జిల్లా రైతుల సలహా కమిటీ ఏర్పాటు
- రైతుల గళాన్ని ప్రభుత్వానికి నేరుగా వినిపించనున్న డిఎఫ్ఎసి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 మీ వార్త





వనపర్తి జిల్లా : రైతుల సమస్యలు, సూచనలు, అవసరాలను నేరుగా జిల్లా స్థాయిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఎటీఎంఎ ఆధ్వర్యంలో జిల్లా రైతుల సలహా కమిటీ (డిఎఫ్ఎసి ) నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మొత్తం 30 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీలో వనపర్తి నియోజకవర్గానికి చెందిన 10 మంది రైతులకు అవకాశం లభించింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ఈ అవకాశం దక్కడం పట్ల రైతు వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కమిటీ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామ మాజీ సర్పంచ్ విట్ట సూర్యచంద్రారెడ్డి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.రైతుల గొంతుకగా డిఎఫ్ఎసి,పంటల సాగు, రైతుల సమస్యలు, వ్యవసాయ పథకాల అమలు, మార్కెటింగ్, సాగునీరు, పంటలకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై రైతుల అభిప్రాయాలను సేకరించి జిల్లా స్థాయిలో ప్రభుత్వానికి చేర వేయడంలో కమిటీ కీలక పాత్ర పోషించనుంది.రైతులకు ఎదుర వుతున్న సమస్యలను క్షేత్రస్థాయి నుంచి గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేయడానికి కమిటీ వేదికగా నిలవనుంది.
వనపర్తి నియోజకవర్గానికి 10 మంది,30 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీలో వనపర్తి నియోజకవర్గానికి చెందిన 10 మంది రైతులకు అవకాశం లభించింది.కమిటీ సభ్యులు:

1. విట్ట సూర్యచంద్రారెడ్డి -- వైస్ చైర్మన్, చిన్నమందడి
2. ఇటిక్యాల ప్రవీణ్‌కుమార్ రెడ్డి -- సభ్యుడు, పెద్దమందడి
3. కార్పునొల్ల ప్రభాకర్‌రెడ్డి -- సభ్యుడు, ఖిల్లాఘణపురం
4. రాగనమోని మల్లేష్ -- సభ్యుడు, ఖిల్లాఘణపురం
5. కొతకాపు చంద్రశేఖర్‌రెడ్డి -- సభ్యుడు, వనపర్తి
6. కొత్తసమర సింహారెడ్డి -- సభ్యుడు, వనపర్తి
7. పుల్లూరు నీలవ్‌రెడ్డి -- సభ్యుడు, పెబ్బేరు
8. వడ్డెమాన్ నాగన్న -- సభ్యుడు, గోపాల్‌పేట
9. గంట వెంకట్‌రెడ్డి -- సభ్యుడు, గోపాల్‌పేట
10. కటమోని రమేష్ -- సభ్యుడు, ఏదుల,రైతు

సంక్షేమానికి ఉపయోగకరం,నూతన కమిటీ రైతుల సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో కీలకంగా వ్యవహరించనుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. రైతుల నుంచి వచ్చే సూచనలు, అవసరాలు, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.వనపర్తి రైతుల సంక్షేమానికి డిఎఫ్ఎసి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కమిటీ వైస్ చైర్మన్ విట్ట సూర్యచంద్రారెడ్డి తో పాటు సభ్యులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు...

## హనుమకొండ అదాలత్ జంక్షన్‌లోని లింగాల కేదారి హోటల్‌లో భారీ అగ్ని ప్రమాదం ఓరుగల్లు ప్రజలను తీవ్ర విషాదంలోకి నెట్టింది.

మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హోటల్ యజమాని లింగాల కేదారి, ఆయన భార్య ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా కేదారి మృతి చెందారు. ఆయన భార్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ఘటనతో ఓరుగల్లు ప్రజలకు కేవలం ఓ హోటల్ యజమాని మృతి చెందిన విషాదమే కాదు.. ఎన్నో ఏళ్లుగా ఆకలితో వచ్చిన వారికి అన్నం పెట్టిన ఓ ఆపన్నహస్తం దూరమైన బాధ మిగిలింది.

**ఉద్యమకారులకు అండగా..**

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న రోజుల్లో అదాలత్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్దకు వచ్చే విద్యార్థులు, ఉద్యమకారులకు లింగాల కేదారి దంపతులు తమ హోటల్ ద్వారా ఉచితంగా టీ, టిఫిన్, భోజనాలు అందించేవారు. ఉద్యమకారుల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి ఆహారం అందించడాన్ని సేవగా భావించారు. లాభార్జన కంటే మానవీయతకే పెద్దపీట వేస్తూ హోటల్‌ను నిర్వహించారు. ఉద్యమ సమయంలో కేదారి అందించిన సేవలు ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఉద్యమకారులకు ఆహారం అందించిన ఆయన.. అనంతరం కూడా అదే సేవా దృక్పథాన్ని కొనసాగించారు. భార్యాభర్తలిద్దరూ హోటల్‌లో స్వయంగా పనిచేస్తూ సామాజిక సేవకు తమ జీవితాలను అంకితం చేశారు.

**ఫుడ్ వేస్ట్ చేయొద్దు'..**

ఆహారాన్ని వృథా చేయొద్దనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ కేదారి ప్రత్యేకంగా కృషి చేశారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ఎంత ముఖ్యమో.. అందుబాటులో ఉన్న ఆహారాన్ని వృథా చేయకుండా చూడటం కూడా అంతే ముఖ్యమని ప్రజలకు అవగాహన కల్పించారు. 'ఫుడ్ వేస్ట్ చేయొద్దు' అనే నినాదాన్ని వరంగల్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. హోటల్‌ను కేవలం వ్యాపార కేంద్రంగా కాకుండా.. నలుగురికి ఉపయోగపడే వేదికగా తీర్చిదిద్దారు. ఆకలితో వచ్చిన వారికి ఆహారం పెట్టడం, అవసరమైన వారికి చేయూతనివ్వడం ద్వారా కేదారి దంపతులు తమకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అందుకే వారి హోటల్ గురించి తెలిసిన ప్రతి ఒక్కరూ కేదారిని ఓ హోటల్ యజమానిగా కాకుండా.. సేవామూర్తిగా గుర్తు చేసుకుంటున్నారు.




**మోదీతో ముచ్చటించే స్థాయికి గుర్తింపు**

కేదారి సేవా కార్యక్రమాలకు జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో భాగంగా సుమారు రెండేళ్ల క్రితం కేదారితో మాట్లాడారు. సాధారణ హోటల్‌ను నిర్వహిస్తూ సామాజిక సేవకు ప్రాధాన్యం ఇచ్చిన కేదారి.. ప్రధానమంత్రితో మాట్లాడే స్థాయిలో గుర్తింపు పొందడం ఆయన సేవా ప్రస్థానానికి నిదర్శనంగా నిలిచింది. తనకు లభించిన గుర్తింపును వ్యక్తిగత ప్రచారం కోసం కాకుండా.. మరింత మందికి సేవ చేయడానికి ఉపయోగించుకున్నారనే అభిప్రాయం ఆయనను దగ్గరగా చూసిన వారిలో ఉంది. సంపాదన కంటే సంతృప్తికే విలువనిచ్చిన కేదారి దంపతులు.. తమ జీవితాన్ని సమాజంతో మమేకం చేసుకున్నారు.
అగ్నికి ఆహుతైన సేవా జీవితం
బుధవారం హోటల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కేదారి దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఇతర సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి తరలించే క్రమంలోనే కేదారి మృతి చెందారు. ఆయన భార్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఎంతోమంది ఆకలి తీర్చిన చేతులు.. చివరకు అగ్ని ప్రమాదంలో ఆగిపోవడం కేదారి సేవలను గుర్తు చేసుకుంటున్న వారిని కలచివేస్తోంది. ఉద్యమకారులకు ఉచితంగా ఆహారం అందించిన రోజులు, ఆహారం వృథా చేయొద్దంటూ చేసిన ప్రచారం, అవసరమైన వారికి అందించిన చేయూతను గుర్తుచేసుకుంటూ పలువురు కన్నీటి పర్యంతమవుతున్నారు. కేదారి మృతి పట్ల ఓరుగల్లు ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. తన జీవితాన్ని సంపాదన కోసం కాకుండా.. సమాజానికి ఉపయోగపడేలా మలుచుకున్న కేదారి భౌతికంగా దూరమైనా, ఆయన చేసిన సేవలు మాత్రం హనుమకొండ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి.

## జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత**



**మహబూబ్ నగర్ :** సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు, బాధితులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవ సమితి కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఇందిర తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ గురించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సంవత్సరంలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాల త్ ను మహబూబ్నగర్ జిల్లా కోర్టు దేవరకద్ర కోర్టు జడ్చర్ల కోర్టు కలుపుకొని ఏడు బెంచీలు సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేశామన్నారు ఈ ఏడాది ఈ జాతీయాలోక్ ఆధాలత్ మూడవదని ఈ లోక్ అదాలత్ లో 4000 కేసులను గుర్తించామని ఇందులో ఇప్పటికే 200 కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగ్గ అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు బ్యాంకులకు సంబంధించిన ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# కాసిపేటలో అదనపు కలెక్టర్ ఆకస్మిక పర్యటన

కాసిపేట, సెప్టెంబరు 10:
(మన మీ వార్త మండల ప్రతినిధి)

కాసిపేట మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య గురువారం ఆకస్మికంగా పర్యటించారు. పలు గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ముందుగా ముత్యంపల్లి గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ముత్యంపల్లిలో వి.బి.జి. రామ్‌జీ పథకం కింద ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ క్షేత్ర గుంత పనులను పరిశీలించారు.వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలంగూడలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన సమాజ భవనాన్ని పరిశీలించారు. ఐకేపీ, ఆరోగ్య సేవలు, గ్రామపంచాయతీకి సంబంధించిన వివిధ సేవలు ఒకే చోట ప్రజలకు అందేలా ఏర్పాటు చేసిన ఈ భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం దేవాపూర్ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న చేయూత పింఛన్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల





జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు.

వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి




నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరిశుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ అలీ , ఆయా గ్రామపంచాయతీల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ పెద్ద చెరువు పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

----ఆహ్వానం పలికిన హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి

----పాల్గొన్న జోనల్ కమిషనర్ రాధికా గుప్త , హైడ్రా అధికారులు

హబ్సిగూడ, సెప్టెంబర్ 10 ( మన మీ వార్త):

హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం సాయంత్రం స్వయంగా పరిశీలించారు. ఆయనతో పాటు ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్త , ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహన్, హైడ్రా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి రంగనాథ్ కి శాలువా కప్పి ఆహ్వానం పలికారు. పనుల పురోగతి, స్థానికులకు డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు వంటి వివరాలపై చర్చించారు. అనంతరం కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. హైడ్రా చొరవతో



ఏళ్లుగా సమస్యలు ఎదుర్కొంటున్న హబ్సిగూడ డివిజన్ స్థానికుల సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. ఏకంగా రూ. 19 కోట్లతో మొత్తం 18.23 ఎకరాల రామంతాపూర్ పెద్ద చెరువు చుట్టు పక్కల ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు గానూ, ఆహ్లాదకరమైన పార్కు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ వంటివి ఏర్పాటు చేస్తున్నందుకు గానూ డివిజన్ ప్రజల తరఫున సీఎం రేవంత్ రెడ్డి , అందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న



ఉప్పల్ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి , హైడ్రా కమిషనర్ రంగనాథ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం, హైడ్రా చేపట్టిన సుందరీకరణ పనుల పురోగతిని రంగనాథ్ గారితో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ సీనియర్ నాయకులు ధర్మా నాయక్, హబ్సిగూడ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

- చెన్నారం గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 10 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. కిషోర్ కుమార్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వేలో భాగంగా చేపడుతున్న సర్వే ప్రక్రియ, భూముల హద్దుల నిర్ధారణ, భూ వివరాల నమోదు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. గ్రామంలో రీ సర్వే పనులు ఏ మేరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనులు ఏమిటి అనే అంశాలపై సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అందుబాటులో ఉన్న భూ రికార్డులతో వివరాలను సరిపోల్చాలని సూచించారు.

భూ హద్దుల నిర్ధారణ సమయంలో రైతులు, భూ యజమానులకు సంబంధించిన వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని అధికారులను



ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

రీ సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలు స్పష్టంగా, కచ్చితంగా నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రైతులకు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమాచారం అందిస్తూ, వారి అభ్యంతరాలు, సూచనలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని పేర్కొన్నారు.

రీ సర్వే పనుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, సర్వే వివరాలు, భూ హద్దులు,



రికార్డుల నమోదులో పూర్తి కచ్చితత్వం పాటించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిర్ణీత గడువులోగా రీ సర్వే పనులను పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ రిసర్వే పరిశీలనలో

ఎడి సర్వే మరియు భూ రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ ,మండల సర్వే అధికారులు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమగూడెంలో ఓపెన్‌కాస్ట్ పేలుళ్ల ప్రభావం..

- కూలిన ఇంటి నిర్మాణాలను పరిశీలించిన పీవో రాంబాబు

కాసిపేట, సెప్టెంబర్ 10 : (మన మీ వార్త మండల ప్రతినిధి)





కళ్యాణిఖని ఓపెన్‌కాస్ట్ పేలుళ్లతో ప్రభావితమైన బెల్లంపల్లి మండలం సోమగూడెం(బీ)లో ఓ ఇల్లు కూలిపోయింది. గురువారం కూలిన ఇంటిని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు అధికారి రాంబాబు పరిశీలించారు. కూలిన గోడలు, దెబ్బతిన్న నిర్మాణాలను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనకు చూపించి పరిస్థితిని వివరించారు.

**పగుళ్లు వచ్చి.. కూలిన గోడలు**

సింగరేణికి చెందిన పెద్ద కాలువ కల్వర్ట్ పక్కన ఉన్న గోడలకు పగుళ్లు ఏర్పడి, అనంతరం పక్కనే ఉన్న ఇంటి గోడలు, నిర్మాణాలు కూలిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఓపెన్‌కాస్ట్ పేలుళ్ల తీవ్రత కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ప్రభావిత కుటుంబానికి కూలిన గోడలు, నిర్మాణాలను సింగరేణి ఆధ్వర్యంలో తిరిగి నిర్మించి ఇవ్వాలని ప్రజాప్రతినిధులు పీవోను కోరారు.

కాలువలో బండలు.. జేసీబీతో తొలగింపు

ఇంటి నిర్మాణాలు కూలిపోవడంతో కాలువలో పెద్దఎత్తున బండరాళ్లు పడిపోయి నిండిపోయాయి. దీంతో అధికారులు వెంటనే జేసీబీని పంపించి బండలను తొలగించే పనులు చేపట్టారు. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి కాలువను వినియోగంలోకి తెచ్చే చర్యలు ప్రారంభించారు.

**జీఎంతో మాట్లాడి పరిష్కరిస్తాం**

కాలువ గోడలను సింగరేణి ముందుగా పటిష్టంగా నిర్మించిన తర్వాతే పక్కనే కూలిపోయిన ఇంటి నిర్మాణాలను చేపట్టే అవకాశం ఉంటుందని పీవో రాంబాబు తెలిపారు. ఈ విషయంపై వెంటనే జీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు దగ్గరుండి పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల మౌనిక, బుగ్గ దేవాలయం చైర్మన్ దూడం మహేష్, నాయకులు ముత్తే భూమయ్య, పొన్నాల కనకరాజు, జైన శ్రీనివాస్, తోట సురేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత**



**మహబూబ్ నగర్ :** సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు, బాధితులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవ సమితి కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఇందిర తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ గురించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సంవత్సరంలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాల త్ ను మహబూబ్నగర్ జిల్లా కోర్టు దేవరకద్ర కోర్టు జడ్చర్ల కోర్టు కలుపుకొని ఏడు బెంచీలు సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేశామన్నారు ఈ ఏడాది ఈ జాతీయాలోక్ ఆధాలత్ మూడవదని ఈ లోక్ అదాలత్ లో 4000 కేసులను గుర్తించామని ఇందులో ఇప్పటికే 200 కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగ్గ అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు బ్యాంకులకు సంబంధించిన ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. రాజీమార్గమే రాజ్య మార్గముగా ఈ జాతీయలో లోక్ ఆధాలత్ ను శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ లోక ఆధాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కోర్టు ఫీజులు తిరిగి వాళ్లకి వాపస్ ఇవ్వబడతాయని అన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆది భూమి చారిటబుల్ ట్రస్ట్ ఫిర్యాదు మేరకు వనపర్తి జిల్లాకు చెందిన 12 మంది వెట్టి చాకిరి పని చేస్తున్న గిరిజనులను మా ప్రత్యేక టీం రక్షించడం జరిగిందని ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత గా తెలిపారు.

## కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేసే చర్యలు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్**

**లక్ష్మీదేవిపల్లిలోని కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై క్షేత్రస్థాయి పరిశీలన**

**భద్రాద్రి కొత్తగూడెం :** చుంచుపల్లిలో విజయ డెయిరీ కోసం ఇప్పటికే స్థలం కేటాయించినందున, ఆ స్థలంలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు లక్ష్మీదేవిపల్లిలోని ప్రస్తుత విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రం ఉన్న స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సి ఉన్నందున, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కేంద్రంలో ప్రతిరోజూ జరుగుతున్న పాల సేకరణ, శీతలీకరణ ప్రక్రియ, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, పరికరాల పనితీరు తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం పరిధిలో సుమారు 30 గ్రామాలకు చెందిన 400 మంది రైతులు పాల సేకరణకు అనుసంధానమై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 500 లీటర్ల వరకు పాలు సేకరిస్తుండగా, పాల ఉత్పత్తి అధికంగా ఉండే సీజన్‌లో రోజువారీ సేకరణ సుమారు 4,000 లీటర్ల వరకు పెరుగుతుందని వివరించారు. ఉదయం, సాయంత్రం నిర్ణీత సమయాల్లో పాలను సేకరించి ఖమ్మం డెయిరీకి తరలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ కేంద్రంలోని కూలింగ్ ట్యాంక్, స్టోరేజ్ వ్యవస్థ, కంప్రెసర్ తదితర పరికరాలను పరిశీలించారు. ప్రస్తుత భవనం, పరికరాల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అంశంపై అధికారులతో చర్చించారు. చుంచుపల్లిలో విజయ మినీ పాల



శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థలాన్ని గుర్తించి, విజయ డెయిరీ అధికారులకు సూచించినందున, కేంద్రం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. రైతులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, పాల సేకరణ మరియు శీతలీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాన్ని మార్చే సమయంలో పాల సేకరణకు ఎలాంటి అంతరాయం కలగకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన కేంద్రం అందుబాటులోకి వచ్చిన తర్వాత రైతులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, అదే సమయంలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు కూడా ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేసే పనులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ పరిశీలనలో లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, విజయ డెయిరీ మేనేజర్ సౌజన్య, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఖ

## గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి పరామర్శించిన నాగిరెడ్డి



**కూకట్పల్లి** : గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి మొన్న గజ్వేల్ నియోజకవర్గం లో బి.ఆర్.ఎస్ గుండాల చేతిలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెలుసుకున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అద్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి ముందుగా నిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ సత్య నారాయణని కలసి వారి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తూముకుంట నర్సారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవ రావు, చందిరి కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ ముదిరాజ్, మహేష్ లు పాల్గొన్నారు.

## వెయ్యి రోజులు గడిచినా హామీలు అమలు కాలేదు... ప్రతి ఇంటికి 'బాకీ కార్డు..

మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.



**కూకట్పల్లి** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ప్రభుత్వం ప్రజలకు బా కిపడ్డ కార్డులను రిక్షా పుల్లర్స్ కాలనీ లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బాకీ కార్డులను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 100 రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి అధికారాన్ని అప్పగించారని అన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి సుమారు వెయ్యి రోజులు గడుస్తున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. మహిళలకు, రైతులకు, యువతకు, నిరుద్యోగులకు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే ప్రతి ఇంటికి వెళ్లి 'బాకీ కార్డులు' అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, ఆంజనేయులు ప్రవీణ్ ,విక్రమ్,కిరణ్,రవి,శానప్ప,రాజు,శేఖర్,యాదగిరి,ఆనంద్, వెంకన్న,జగదీష్,చందు, రామ్మూర్తి, శైలజ, కుమార్, నగేష్,సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మర్యాద అశోక్ పుట్టినరోజు వేడుకలు...




**కూకట్పల్లి**
కూకట్పల్లికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాద అశోక్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మర్యాద అశోక్ జన్మదిన సందర్భంగా పలువురు నాయకులు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. తులసిరావు, బసవేశ్వర, సిద్ధిరామిరెడ్డి, అంజయ్య, చైతన్య యాదవ్, బొట్టు విష్ణు మహేష్ ,పవన్ నరసింహ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాంబే కాలనీ సొసైటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం...




**కూకట్పల్లి** : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని వాంబే కాలనీ సొసైటీ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన కన్నప్ప రాజు ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని శాలువతో సత్కరించి రాజుకి వారి బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, మహిళా నాయకురాలు త్రివేణి, ఈసీ కమిషన్ సభ్యులు, కాలనీ వాసులు, టీం ఈ ఎస్ ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రాణం పోతున్నా పర్లేదు.. పాయింట్ పడాల్సిందే...!"

- పేద రోగుల నిస్సహాయతను ఆసరాగా చేసుకుంటున్న అంబులెన్స్ మాఫియా
- ప్రైవేట్ అంబులెన్స్ సిండికేట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దోపిడీ దందాకు చెక్ పెట్టాలని డిసిపికి వినతి

మంచిర్యాల,సెప్టెంబర్ 10 (మన మీ వార్త జిల్లా ప్రతినిధి )

ప్రాణాపాయంలో ఉన్న రోగులను ఆసుపత్రికి తరలించే అంబులెన్స్ సేవలను కొందరు ప్రైవేట్ నిర్వాహకులు దోపిడీ దందాగా మార్చేశారని హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్‌ఆర్డీఏ) మంచిర్యాల శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కొనసాగుతున్నట్లు ఆరోపిస్తున్న 'అంబులెన్స్ మాఫియా'కు, 'పాయింట్ సిస్టమ్' పేరుతో సాగుతున్న వసూళ్లకు తక్షణమే చరమగీతం పాడాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల డీసీపీ ఇగ్గడి భాస్కర్‌కు వినతిపత్రం సమర్పించింది. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగుల కుటుంబాల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని అధిక ఛార్జీలు వసూలు చేయడం ఏమాత్రం సహించరాదని వైద్యులు మండిపడ్డారు. అంబులెన్స్ సేవలను కొందరి గుత్తాధిపత్యంలో పెట్టి, రోగుల ప్రాణాలను వసూళ్లకు అడ్డాగా మార్చడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.



అంబులెన్సు అరాచకాలు గురించి డిసిపికి వినతి పత్రం అందచేస్తున్న హెచ్‌ఆర్డీఏ వైద్యుల బృందం

**'పాయింట్ సిస్టమ్'కు వెంటనే ఫుల్‌స్టాప్!**

ప్రైవేట్ అంబులెన్స్‌ల మధ్య కొనసాగుతున్నట్లు పేర్కొన్న ఏకపక్ష 'పాయింట్ సిస్టమ్'ను తక్షణమే రద్దు చేయాలని హెచ్‌ఆర్డీఏ డిమాండ్ చేసింది. ఈ వ్యవస్థ ద్వారా కొందరు అంబులెన్స్ నిర్వాహకులు అత్యవసర రవాణాపై ఆధిపత్యం చెలాయిస్తూ, రోగుల కుటుంబాల నుంచి ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించింది.

ఆపదలో ఉన్నవారి పరిస్థితిని అవకాశంగా మార్చుకుని డబ్బులు గుంజడం మానవత్వానికే మచ్చ అని వైద్యులు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**జిపిఎస్ నిఘా.. అక్రమ వసూళ్లపై కేసులు**

ప్రతి ప్రైవేట్ అంబులెన్స్‌కు తప్పనిసరిగా జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి, వాటి రాకపోకలు, సేవలు, ఛార్జీలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని హెచ్‌ఆర్డీఏ కోరింది. అధిక ఛార్జీలు వసూలు చేస్తూ రోగులను ఇబ్బందులకు గురిచేసే నిర్వాహకులు, డ్రైవర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసింది.

అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి మెరుగైన వైద్య కేంద్రాలకు తరలించాల్సిన పేద రోగులకు ఉచితంగా, వేగంగా, సురక్షితంగా అంబులెన్స్ సేవలు అందేలా ప్రభుత్వ రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరింది.

**'రోగుల ప్రాణాలు.. వ్యాపారం కాదు!'**

ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించే పేద, మధ్యతరగతి కుటుంబాలను అత్యవసర సమయంలో ప్రైవేట్ అంబులెన్స్ సిండికేట్ల దయాదాక్షిణ్యాలకు వదిలేయడం తీవ్ర అన్యాయమని హెచ్‌ఆర్డీఏ స్పష్టం చేసింది. రోగుల ప్రాణాలను పణంగా పెట్టి వసూళ్ల దందా సాగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది.

హెచ్‌ఆర్డీఏ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ చందూరి నేతృత్వంలో డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్ ( టీజియంసి సభ్యుడు), డాక్టర్ అనిల్ కుమార్ ముత్తినేని (టీజియంసి కో–ఆప్షన్ సభ్యుడు), డాక్టర్ శ్రీధర్ లెగల ( హెచ్‌ఆర్డీఏ సెక్రటరీ), డాక్టర్ ప్రవీణ్ కుమార్ బుద్దె (హెచ్‌ఆర్డీఏ ట్రెజరర్) తదితరులు డీసీపీని కలిసి వినతిపత్రం అందజేశారు. సీనియర్ వైద్యులు డాక్టర్ రాకేష్ చెన్న, డాక్టర్ అభినవ్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కుమార్ తదితరులు మద్దతు తెలిపారు.

# నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించాలి:



సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్






**హైదరాబాద్** : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్స్, హుక్కా సెంటర్ల యజమానులతో సైబరాబాద్ సీపీ కార్యాలయ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, వ్యాపార సంస్థల యజమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ, వ్యాపార సంస్థలు చట్టబద్ధంగా, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ తమ కార్యకలాపాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి వ్యాపార సంస్థకు అవసరమైన అన్ని అనుమతులు, లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఫైర్ డిపార్ట్‌మెంట్ ఎన్‌ఓసీ, సీఎంసీ ఎన్‌ఓసీ, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎన్‌ఓసీ, టౌన్ ప్లానింగ్ ఎన్‌ఓసీ తదితర అవసరమైన అనుమతులను పొందాలని సూచించారు. సిపిపిఎంఎస్ పోర్టల్ ద్వారా జారీ చేసిన లైసెన్సుల గడువు ముగిసిన వెంటనే వాటిని సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో లైసెన్సులు పొందిన సంస్థల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, పెద్ద సంఖ్యలో హోటల్స్, రెస్టారెంట్లు, పబ్స్ తదితర వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీపీ తెలిపారు. కొన్ని సంస్థలు సరైన లైసెన్సులు లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. చెల్లుబాటు అయ్యే లైసెన్సులు, అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో వ్యాపార యజమానులు తమ సమస్యలను సీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వివిధ శాఖలకు సంబంధించిన లైసెన్సులు, అనుమతుల సమయాలు వేర్వేరుగా ఉండటం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, నిబంధనలకు లోబడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను సూచించారు.పబ్స్, బార్లు తదితర సంస్థల్లో అనుమతించిన సమయం ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యకలాపాలు కొనసాగించరాదని సీపీ స్పష్టం చేశారు. నిర్ణీత సమయాలను ఖచ్చితంగా పాటించాలని, సమయం ముగిసిన తర్వాత మద్యం విక్రయాలు లేదా ఇతర కార్యకలాపాలు నిర్వహించడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడరాదని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో బార్ అండ్ రెస్టారెంట్లు లోకి మైనర్లు ను అనుమతించవద్దని సూచించారు. వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి సరైన ఆధార్ ధృవీకరణ, గుర్తింపు పత్రాలు, వయస్సు నిర్ధారణకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఉండేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. మైనర్లను నిబంధనలకు విరుద్ధంగా పనిలోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. హోటల్స్, పబ్స్, రెస్టారెంట్లలో వినియోగదారుల ప్రవర్తనపై కూడా యాజమాన్యాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీ సూచించారు. ఎవరైనా రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులు లేదా ఇతర ప్రముఖుల బంధువులమని చెప్పుకుని సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినా, నిబంధనలు ఉల్లంఘించినా వారికి ఎలాంటి ప్రత్యేక మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. చట్టం అందరికీ సమానమేనని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బార్లు, పబ్స్‌లలో గ్యాంగ్‌ల మధ్య గొడవలు, ఘర్షణలు జరిగే పరిస్థితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని సీపీ సూచించారు. ఇటువంటి ఘటనలు ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు శాంతిభద్రతల సమస్యలకు దారితీస్తాయని తెలిపారు. మాదకద్రవ్యాలు, ఇతర నిషేధిత పదార్థాల వినియోగం, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు వ్యాపార సంస్థల యాజమాన్యాలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. తెలంగాణలో హుక్కా కార్యకలాపాలు నిషేధించబడిన నేపథ్యంలో, ఎట్టి పరిస్థితుల్లోనూ హుక్కా సెంటర్లను నిర్వహించరాదని సీపీ స్పష్టం చేశారు. జుఝూ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘిస్తూ హుక్కా కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం ఉల్లంఘనలకు పాల్పడితే గరిష్టంగా 7 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.2 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.సైబరాబాద్ పోలీసుల లక్ష్యం వ్యాపారాలను అడ్డుకోవడం కాదని, చట్టబద్ధంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు నిర్వహించే వారికి సైబరాబాద్ పోలీసులు పూర్తి సహకారం అందిస్తారని సీపీ తెలిపారు. అయితే చట్టాలు, నిబంధనలు ఉల్లంఘిస్తూ వ్యాపారాలు నిర్వహించే సంస్థలపై మాత్రం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. హోటల్స్, రెస్టారెంట్లు, పబ్స్ తదితర సంస్థల యజమానులు పోలీసులకు సహకరిస్తూ నిర్ణీత సమయాలు, లైసెన్సింగ్ నిబంధనలు, సిబ్బంది వయస్సు ధృవీకరణ, మాదకద్రవ్యాల నియంత్రణ, ప్రజా భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్ సూచించారు. ఈ సమావేశంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్, శేరిలింగంపల్లి డీసీపీ సీ.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్, ఎస్‌ఓటీ డీసీపీ శోభన్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ కమిషనరేట్‌లో కాలోజీ జయంతి

**శేరిలింగంపల్లి ,** తెలంగాణ భాష, యాస, సంస్కృతికి విశేష సేవలందించిన ప్రజాకవి కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాలోజీ చిత్రపటానికి సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ యం. రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలోజీ సాహితీ, సామాజిక సేవలను అధికారులు, పోలీసు సిబ్బంది స్మరించుకున్నారు. ప్రజల భాషలోనే ప్రజల సమస్యలను తన రచనల్లో ప్రతిబింబించిన కాలోజీ.. తెలంగాణ ప్రజల జీవన విధానం, కష్టాలు, ఆకాంక్షలకు తన కలంతో గొంతుకగా నిలిచారని సీపీ రమేష్ పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలు, అన్యాయాలు, అసమానతలపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. తెలంగాణ భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కాలోజీ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ యాసను, ప్రజల నుడికారాన్ని సాహిత్యంలో గౌరవప్రదంగా నిలిపిన ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అర్థం చేసుకుని, వాటిపై స్పందించే తత్వం కాలోజీ నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజలతో మరింత సన్నిహితంగా పనిచేస్తూ వారి సమస్యలకు పరిష్కారం చూపే క్రమంలో ప్రజా భాష, ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.



కార్యక్రమంలో సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొని కాలోజీకి ఘనంగా నివాళులర్పించారు.






# సేనాపతి వచ్చేస్తున్నాడు.. మళ్లీ తెరపైకి కమల్ హాసన్ ఇండియన్ 3..!

కమల్‌హాసన్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ మూవీగా నిలిచింది భారతీయుడు. ఈ చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కింది ఇండియన్ 2 (×అఒఋఖఅ 2). శంకర్ డైరెక్షన్‌లో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ మూవీ 2024 జులై 12న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజైన ఇండియన్ 2 బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఢీలా పడిపోయింది. దీంతో ఈ ఫ్రాంఛైజీలో రాబోతున్న ఇండియన్ 3పై ఇక అటకెక్కినట్టేనని వార్తలు వచ్చాయి. ఇండియన్ 2తోపాటు ఇండియన్ 3కు సంబంధించి మేజర్ పార్ట్ షూటింగ్ పూర్తిచేసినట్టు ఇప్పటికే శంకర్ టీం వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇండియన్ 3 థియేటర్‌లో విడుదల కాదని.. ఓటీటీలో మాత్రమే రిలీజ్ అవుతుందంటూ వార్తలు కూడా వచ్చాయి. ఇంతకీ శంకర్-కమల్ హాసన్ ప్రాజెక్టు ఇక లేనట్టేనా..? అని డైలామాలో పడిపోయిన అభిమానులు, మూవీ లవర్స్ కోసం ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. కొన్ని మైనర్ ప్యాచ్ వర్క్, కంప్యూటర్ గ్రాఫిక్స్ వర్క్ మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్టు ఇన్‌సైడ్ టాక్. చెన్నై సర్కిల్ కథనాల ప్రకారం మేకర్స్ త్వరలోనే పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలుపెట్టనున్నారట. కమల్ హాసన్ సేనాపతిగా మరోసారి సందడి చేయనుండగా.. శంకర్ తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ కాబోతున్నాడు. ఎప్పుడు రీస్టార్ట్ అవుతుందనే దానిపై అధికారిక అప్‌డేట్ లేనప్పటికీ మేకర్స్ మాత్రం వీలైనంత త్వరలో ఇండియన్ 3ను పూర్తి చేసి విడుదల చేయాలనిప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇదే నిజమైతే శంకర్ భారతీయుడు మేనియాను మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై ఆవిష్కరిస్తాడా..? అనేది చూడాలి. ఇండియన్ 2లో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రల్లో నటించారు. మరి ఇండియన్ 3లో మరి కొత్త యాక్టర్లెవరైనా జాయిన్ అయ్యారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు.

## మంచు మనోజ్ 'వడ్డీ కాసుల వాడా'లో వెంకటేశ్వర స్వామిగా జయం రవి

ప్రముఖ తమిళ నటుడు జయం రవి (రవి మోహన్) ఒక ఆసక్తికరమైన పాత్రలో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మంచు మనోజ్ హీరోగా దర్శకుడు తేజ్ ఉప్పలపాటి తెరకెక్కిస్తున్న 'వడ్డీ కాసుల వాడా' చిత్రంలో జయం రవి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి పాత్రను పోషించనున్నారు. గురువారం నాడు జయం రవి పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో సినీ అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. ఈ సందర్భంగా ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియాలో జయం రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక పోస్ట్ చేసింది. "ప్రతి ఒక్కరి హృదయంలో కొలువైన గోవిందుడి దివ్యమైన పాత్రలో మిమ్మల్ని మా 'వడ్డీ కాసుల వాడా' చిత్రంలోకి స్వాగతించడం ఆశీర్వాదంగా భావిస్తున్నాం. ఈ ప్రత్యేక ప్రయాణం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఓం నమో వెంకటేశాయ" అని పేర్కొంది. నిర్మాతల పోస్ట్‌పై జయం రవి స్పందిస్తూ, "ఇది నా పుట్టినరోజున లభించిన దైవాశీర్వాదం. సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి పాత్రను పోషించడం నా అదృష్టం. మనోజ్, అనిల్ సుంకర గారు, దర్శకుడు తేజ్ మరియు చిత్ర బృందానికి ధన్యవాదాలు. ఓం నమో నారాయణ" అని ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై నటుడు మంచు మనోజ్ కూడా స్పందించారు. "మా వెంకటేశ్వర స్వామిగా మీరు నటిస్తుండటం మాకు కూడా దక్కిన ఆశీర్వాదం సోదరా. మీకు జన్మదిన శుభాకాంక్షలు.




## నాగచైతన్య 'వృషకర్మ' వచ్చేస్తోంది.. భారీ అంచనాల మధ్య రిలీజ్ డేట్ ఫిక్స్!

నాగ చైతన్య హీరోగా నటిస్తున్న ప్రతిష్మాత్మక చిత్రం 'వృషకర్మ' విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మైథలాజికల్ థ్రిల్లర్‌ను 2026 డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఓ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. 'విరూపాక్ష' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తుండటం, సుకుమార్ రైటింగ్స్ భాగస్వామ్యంతో ఎస్‌విసిసి పతాకంపై ఈ చిత్రం నిర్మితమవుతుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పురాణ గాథల నేపథ్యంతో మిస్టరీ, థ్రిల్లర్ అంశాలను జోడించి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో నాగ చైతన్య మునుపెన్నడూ చూడని విభిన్నమైన, పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఆయనకు సంబంధించిన షూటింగ్ పార్ట్ కూడా పూర్తయింది. ఇందులో చైతూ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. బాలీవుడ్ నటుడు స్పర్శ్ శ్రీవాస్తవ ప్రతినాయకుడిగా నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన మేకోవర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. 'కాంతార', 'విరూపాక్ష' చిత్రాలతో సంచలనం సృష్టించిన అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, రాగుల్ డి హేరియన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనింగ్‌తో సినిమా విజువల్స్ అత్యద్భుతంగా ఉండబోతున్నాయని చిత్రబృందం ధీమా వ్యక్తం చేసింది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్, బిహైండ్-ది-సీన్స్ వీడియోలు సినిమాలోని ప్రత్యేకమైన ప్రపంచాన్ని, విజువల్ గ్రాండియర్‌ను పరిచయం చేశాయి. తాజాగా రిలీజ్ డేట్‌ను లాక్ చేయడంతో, దేశీయంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ భారీ స్థాయిలో ప్రమోషన్లు నిర్వహించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. విభిన్నమైన కథాంశంతో, భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక బృందంతో వస్తున్న 'వృషకర్మ' నాగ చైతన్య కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.




# ఫాంటసీ హర్రర్ కామెడీగా 'నయీ నవేలి'

### ఆకట్టుకుంటున్న యామీ గౌతమ్ కొత్త సినిమా టీజర్!

బాలీవుడ్ నటి యామీ గౌతమ్ ధర్, ఆదినాథ్ కోఠారే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'నయీ నవేలి' టీజర్ తాజాగా విడుదలైంది. హర్రర్, కామెడీ, మిస్టరీ అంశాల కలబోతగా ఫాంటసీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రానికి బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శక-నిర్మాత ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా కలర్ ఎల్లో ప్రొడక్షన్స్, అమెజాన్ ఎమ్‌జీఎం స్టూడియోస్ బ్యానర్లపై ఈ సినిమాను నిర్మిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. కొత్త సినిమాలు చూడండి మీరట్ నేపథ్యంలో సాగే ఓ విలక్షణ కుటుంబంలోకి అడుగుపెట్టే కొత్త కోడలు పాత్రలో యామీ గౌతమ్ నటిస్తున్నారు. ఆమె రాకతో ఆ ఇంట్లో చోటుచేసుకునే వింత సంఘటనలు, కొత్త కోడలు ఒక మంత్రగత్తె అయి ఉండొచ్చనే అనుమానాలు టీజర్‌లో ఆసక్తికరంగా చూపించారు. 'తను వెడ్స్ మను రిటర్న్స్' తరహా వినోదం, 'తుంబాడ్' మిస్టరీ కలగలిపిన సరికొత్త అనుభూతిని ఈ సినిమా ఇవ్వనుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512